

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 3 మార్చి 2026 | 15 పేజీలు


# పంచాయతీల్లో కో-ఆప్షన్‌పై ఆశలు






- ప్రతి గ్రామపంచాయతీలో ముగ్గురికి అవకాశం
- వార్డు సభ్యులతో సమాన హోదా
- పైరవీల్లో ఆశావహులు

**సూర్య వెల్గటూర్**

గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిసి గత డిసెంబర్ నెల 22వ తేదీన నూతన పాలకవర్గాలు కొలువు ధీరగా ఇప్పుడు స్థానిక నాయకుల దృష్టి కో-అప్షన్ పదవుల పై పడింది.తమకు సంబంధించిన వారు వార్డు మెంబర్లుగా ఎన్నిక కానిచోట సర్పంచ్ లు కో-అప్షన్ సభ్యుల ఎంపీకలో జాగ్రత్తగా తమ మద్దతు దారులను ఎన్నుకునేందుకు అప్పుడే పావులు కదుపుతున్నారు. నూతన పంచాయితీరాజ్ 2018చట్టం ప్రకారం గ్రామపంచాయతీ పాలకవర్గంలో సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డుసభ్యులతో పాటు ముగ్గురు కో-అప్షన్ సభ్యులను ఎన్నుకుంటారు. 2లో

## చంద్ర గ్రహణం ప్రభావం



- నేడు కొండగట్టు అంజన్న ఆలయం మూసివేత

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి ఆలయాన్ని ఈనెల 3వ తేదీ మంగళవారం రోజున ఉదయం 7.30 నిమిషాలకు మూసివేస్తున్నట్టు ఆలయ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు చంద్ర గ్రహణం సంభవిస్తున్న నేపథ్యంలో ఆలయ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు మంగళవారం ఉదయం 7.00 గంటలకు అన్ని ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 7 గంటలకు ఆలయం తెరిచి సంప్రోక్షణ చేసి అనంతరం భక్తులకు స్వామి వారి దర్శనానికి అనుమతిస్తున్నట్టు తెలిపారు

## గోదావరి పుష్కరాలకు సర్వం సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

గోదావరి పుష్కరాలకు సంబంధించి జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్ల పై ప్రతిపాదనలు ప్రణాళికా బద్ధంగా సిద్ధం చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగ్గ కలెక్టర్ మాట్లాడుతూ 2027 జూన్ (మిగతా 2లో)



## మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి నిష్పక్షపాతంగా వ్యవహరించిన గొప్ప (మిగతా 2లో)




## ఇంటర్ పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో కేంద్రంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సోమవారం తనిఖీ చేశారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ వింగ్ కళాశాల, భగత్ నగర్ లోని అల్ఫోర్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష కేంద్రాలను తనిఖీ (మిగతా 2లో)

# పంచాయతీ'ల్లో కో-ఆప్షన్ పై ఆశలు

**సూర్య వెల్గటూర్**

కో-ఆప్షన్ సభ్యులకు ఓటు హక్కు మినహా వార్డుసభ్యులతో సమాన హోదా ఉండడంతో ఈ పదవులపై ఇప్పుడు గ్రామాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.ఒక్క పంచాయతీ లో ముగ్గురు చొప్పున కో-అప్షన్ నియామకం కానున్నారు. అయితే సభ్యుల ఎంపిక లో సర్పంచ్, ఉపసర్పంచ్ కిలకంగా వ్యవహరించనున్నారు. కో-అప్షన్ సభ్యుల నియామకానికి సంబంధించిన షెడ్యూల్ నోటిఫికేషన్ త్వరలో రావాల్సి ఉన్నప్పటికీ దీని పై గ్రామాల్లో కసరత్తు ప్రారంభించారు.

**- జిపిలో కో-ఆప్షన్ ఎవరికి?**

మండల,జిల్లాపరిషత్, మున్సిపల్ లో కో అప్షన్ సభ్యులుగా మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన వారినే నియమించాడం ఆనవాయితీగా వస్తోంది.




కాని గ్రామపంచాయతీలో కో ఆప్షన్ సభ్యుల నియామకంలో మాత్రం ప్రభుత్వం విభిన్నమైన విధానాన్ని అనుసరించేలా చట్టంలో పేర్కొంది. కొత్త పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామపంచాయతీల్లో ముగ్గురిని కో-ఆప్షన్ సభ్యులను నియమించనుండగా పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగితో పాటు గ్రామ సమైక్య అధ్యక్షురాలిని తప్పకుండా నియమించాలి.అలాగే గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించిన దాత కు సైతం కో-ఆప్షన్ సభ్యుడిగా నియమించవచ్చు.దీంతో ఉమ్మడి వెల్గటూర్ మండలంలో 34గ్రామపంచాయతీల్లో ముగ్గురు చొప్పున102మంది కో-ఆప్షన్ సభ్యుల నియామకాన్ని త్వరలోనే చేపట్టనున్నారు.ఉమ్మడి మండలంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ లే ఎక్కువగా ఉండడంతో కో-ఆప్షన్ పదవులు సైతం ఆపార్టీ మద్దతు దారులకే దక్కేలా కనిపిస్తోంది. ఇదిలావుండగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కొందరు, తమ గెలుపునకు సహకరించుమని ఆయా పార్టీ నేతల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నా మరికొందరు ఆశావహులు. మహిళా రిజర్వేషన్లు మహిళా సర్పంచ్ లు ఉన్నచోట వారి భర్తలు కో- ఆప్షన్ పదవులు ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.

# స్వర్గీయ శ్రీపాదరావు రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివి

## - స్పీకర్ పదవికి వన్నె తెచ్చిన గొప్ప నాయకులు స్వర్గీయ శ్రీపాదరావు

## - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా పనిచేసి స్పీకర్ పదవికి దేశ వ్యాప్తంగా వన్నె తెచ్చిన గొప్ప నాయకులు స్వర్గీయ శ్రీపాదరావు అని ఆయన రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ధర్మపురి పట్టణ కేంద్రంలో నంది కూడలిలో స్వర్గీయ శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అంచలంచలుగా ఎదిగి ఉమ్మడి రాష్ట్రంలో



శాసనసభకు శ్రీపాద రావు స్పీకర్ గా వ్యవహరించారని గుర్తు చేశారు. స్పీకర్ గా పనిచేస్తున్న సమయంలో ప్రతిపక్ష నేతలకు సైతం సమయం ఇస్తూ స్పీకర్ పదవికి వన్నె తెచ్చారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలకు శ్రీపాదరావు అండగా నిలిచి వారి కష్టాల్లో భాగమయ్యారని మంత్రి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి శ్రీపాద రావు చేసిన సేవలు మరువలేనివని మంత్రి పేర్కొన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు రాజకీయాల్లో రాణిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. తనలాంటి సామాన్య కార్యకర్తను రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా చేసిన ఘనత శ్రీధర్ బాబుకు దక్కుతుందని అన్నారు. ధర్మపురి తో నాడు శ్రీపాదరావుకు నేడు మంత్రి శ్రీధర్ బాబుకు విడదీయలేని సంబంధం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, వైస్ చైర్మన్ ఇందారం రామన్న, మున్సిపల్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వీణవంకలో రోడ్డుపైనే చెత్త కుప్పలు...

**- ముక్కు మూసుకుని ప్రయాణించాల్సిందేనా...?**

**సూర్య వీణవంక**

వీణవంక మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై పేరుకు పోయిన వ్యర్థాలు స్థానికులకు, ప్రయాణికులకు నరకాన్ని చూపిస్తున్నాయి. ముఖ్యంగా వీణవంక పోలీస్ స్టేషన్ సమీపంలో, కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన పెద్ద ఎత్తున వ్యర్థ పదార్థాలను వేస్తుండటంతో ఈ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోంది. నిత్యం వేల సంఖ్యలో వెళ్లే వాహనదారులు, బాటసారులు ఆ ప్రాంతం దాటాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారి కావడంతో గాలికి ఈ వ్యర్థాలు రోడ్డు పైకి వచ్చి వాహనదారుల మీద పడుతున్నాయని, తద్వారా అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కన చెత్త వేయడం వల్ల రహదారి ఇరుకుగా మారి ట్రాఫిక్‌కు కూడా అంతరాయం కలుగుతోంది. స్థానిక పంచాయతీ సిబ్బంది, సంబంధిత అధికారలు వెంటనే స్పందించి, పేరుకుపోయిన వ్యర్థాలను అక్కడి నుండి తొలగించాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ఇకపై అక్కడ చెత్త వేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

**- మాజీ స్పీకర్ కు నివాళి అర్పించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీ పాదరావు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహిం చారు. జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించగా, కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్ర పటానికి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూల మాల వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి రాందాస్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హోలీని సురక్షితంగా జరుపుకోవాలి

**- సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి.గితే**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



జిల్లా ప్రజలు హోలీ పండుగను ఇతరులకు ఇబ్బంది కలగకుండా, సామరస్యంగా జరుపుకోవాలని ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. పండుగ పూట నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ ఆయన కీలక సూచనలు చేశారు.? హోలీ పండుగ సందర్భంగా ప్రజలు డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడిపితే నేరుగా వారి తల్లిదండ్రులు, వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఇతరులకు ఇష్టం లేకుండా బలవంతంగా రంగులు చల్లడం, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం చట్టరీత్యా నేరమని. సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తి చేసేవారిపై నిఘా ఉంటుందన్నారు. హోలీ ఆడిన తర్వాత స్నానాల కోసం లోతైన చెరువులు, కాలువల వద్దకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఎస్పీ సూచించారు.

## మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

ప్రజానాయకుడని తెలిపారు. స్పీకర్ హోదాలో ఆయన చూపిన క్రమశిక్షణ, పారదర్శకత, నైతిక విలువలు ప్రజాప్రతినిధులకు ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన చిరస్మరణీయులని అన్నారు. ఈతరం యువత ఆయన సేవాభావం, నాయకత్వ లక్షణాలు మరియు ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం నాయకుల ప్రధాన కర్తవ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, జెడ్పి సి ఈ వో గౌతమ్ రెడ్డి, డి.ఆర్.డి.వో రఘువరన్, ఎస్సి సంక్షేమ శాఖ అధికారి కె. రాజ్ కుమార్, బి సి వెల్ఫేర్ అధికారి సునీత, డి.సి.వో మనోజ్ కుమార్, డి ఈ వో కె. రాము, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి రవి కుమార్, డి.పి.ఆర్.వో పి. నరేష్, జిల్లా స్థాయి అధికారులు, వివిధ స్థాయిల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలకు సర్వం సిద్ధం చేయాలి

(మొదటి పేజి తరువాయి)

26 నుంచి 2027 జూలై 7 వరకు గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా పుష్కరాలు జరుగుతాయని, దీనికి సంబంధించి మన జిల్లాలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన ఘాట్ నిర్మాణం, రోడ్డు విస్తరణ, లైటింగ్, పార్కింగ్,ఇతర ఏర్పాట్లు, ఆలయాల అభివృద్ధి కు ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో గోలివాడ, మంథని, గోదావరిఖని, సుందిళ్ల వంటి ప్రాంతాలలో గోదావరి నది ప్రవాహం ఉంటుందని అక్కడ చెయ్యాల్సిన ఏర్పాట్లు పై ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించాలని, ప్రభుత్వం నుంచి ఆమోదం వచ్చిన వెంటనే పనులు ప్రారంభించేలా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీ రాం రెడ్డి, ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజి తరువాయి)

చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, హాల్ టికెట్ల తనిఖీ, బందోబస్తు ఏర్పాట్లు తదితర విషయాలపై ఆరా తీశారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేలా చూడాలని అధికారులను ఆదేశించారు.



## కసరత్తుకు..... పనికి వచ్చేనా...!?

**- గణేష్ నగర్ ఓపెన్ జిమ్ దుస్థితి**

కాలనీవాసుల ఆరోగ్యం కోసం హుజురాబాద్ రెండో వార్డ్ లోని గణేష్ నగర్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వృధాగా మారింది. ఓపెన్ జిమ్ ప్లాట్ ఫారం మొత్తం అక్కరకు రాకుండా మారింది. కసరత్తు చేయడానికి ఉపయోగపడే పరికరాలు సైతం ఊడిపోయి పనికి రాకుండా పోయాయి. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి జిమ్ ఉపయోగంలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

(సూర్య, హుజురాబాద్)



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

మంగళవారం 3 మార్చి 2026




# ప్రజా పాలన అంటే రైతుల పొలాలు ఎండబెట్టడమా

## - సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం

## - ఎండిన పంట పొలాలను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

**సూర్య రుద్రంగి**



ప్రజాప్రాలన అంటే రైతుల పొలాలను ఎండబెట్టి, ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమేనా అని సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమ వారం రుద్రంగి మండల కేంద్రంలో సాగు నీటి కొరతతో ఎండిన పంట పొలాలను, పంప్ హౌజ్, కాలువలను రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుద్రంగిలో వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలాలు ఇంకిపోవడంతో బోర్ బావుల్లో నీరు లేక పొట్టదశలో ఉన్న వరి పంటలు ఎండిపోయే పరిస్థితులు ఏర్పడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాలేశ్వరంలో ప్రాజెక్టులో పుష్కలంగా నీరు ఉన్నా రైతులకు అవసరమైన సమయంలో సాగు నీరు అందించలేక ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఎండకాలంలో కూడా గోదావరి జలాలలో రుద్రంగిలోని నాగారం చెరువు, కలిగోట సూరమ్మ చెరువు, అచ్చయ కుంట, బతుకమ్మ కుంటలు మత్తడి దూకడంతో రైతులు సంతోషంగా లాభసాటిగా వ్యవసాయం చేసుకొని లాభాలు గడించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పంపు హౌజ్ వద్ద పూజలు చేశారే తప్ప ఏ ఒక్క చెరువును కూడా నింపలేదన్నారు. ఫిబ్రవరి నెలలో సాగు నీరు ఇస్తామని చెప్పిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మార్చ్ నెల ప్రారంభమైన నీళ్లు ఇవ్వలేదన్నారు. స్వంత గ్రామంలో రైతులు ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు బంధు, రైతు బీమా, కరెంటు కోతలు, యూరియా కోరతతో రైతులకు కష్టాలు ఎక్కువ అయ్యాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి ఉంటే ఎల్లంపెల్లి నుండి గోదావారి జలాలు తీసుకువచ్చి చెరువులను నింపి పొట్ట దశలో ఉన్న పంటలను కాపాడి రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తుననిరసనలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగం మహేష్, వార్డు సభ్యులు ఉప్పులుటి గణేష్, చెప్యాల గణేష్, అల్లూరి గంగారెడ్డి, కాదాసు లక్ష్మణ్, దయ్యాల నారాయణ, గంగాధర్, సాగ నాగేష్, మణిదీప్, విజయ్, నరేంధర్, మల్లేశంలతో పాటు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుద్దిల్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలు

**సూర్య.ఇల్లంతకుంట**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలను మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంతగిరి బాలపోచయ్య, పసుల వెంకన్న ల ఆధ్వర్యంలో సోమవా రం ఘనంగా నిర్వహించారు. ఇల్లంతకుంటలో ని పలు ఆసుపత్రి లో పండ్లు పంపిణి చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతు శ్రీపాద రావు ధన్వవాడ గ్రామ సర్పంచ్ మొదు లు అయినా రాజకీయ జీవితం మంథని నుండి శాసనసభ్యునిగ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ గా ఆటు కాంగ్రెస్ పార్టీలోనూ ఇటు ప్రజా జీవితంలో మచ్చలేని రాజకీయ నాయకుడిగా పేరు సందించుకున్నారని అయనను అజాత శ్రతువు గా పిలుచుకుంటారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షులు జమాల్ ,సోషల్ మీడియా అధ్యక్షులు కాసు పాక రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తున్న సర్పంచ్

**- బొంగాని అశోక్ గౌడ్**

**సూర్య బోయినపల్లి**



మండలం స్తంభంపల్లి గ్రామం లో గత కొన్ని సంవత్సరాలుగా చేడిపోయి మూత పడ్డ వాటర్ ప్లాంట్ తిరిగి ప్రారంభించాడం జరిగింది. గ్రామంలో వాటర్ కు సంబంధించి గేట్ వాల్స్, పైపు లీకేజీలు , మరియు హండ్ బోర్లు రిపేర్ చేయించడం జరుగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్, తాజా మాజీ యంపిటిసి అక్కనపల్లి ఉపేందర్, ఉప సర్పంచ్ చంద్రగిరి అశోక్, వార్డు సభ్యులు చంద్రగిరి వెంకటేష్, గంగాధర గంగజ మున, అక్కనపల్లి మధుకర్ వివిధ సంఘాల నాయకులు గంగాధర తిరుపతి, చిలుముల రమేష్, ఎర్ర గంగయ్య, కొట్టేపల్లి అనిల్, చంద్రగిరి శ్రీనివాస్, పొన్నం అరవింద్, ఎర్ర ఉదయ్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు ఉపాధి శిక్షణ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

**-సర్పంచ్**

**సూర్య తంగళ్లపల్లి**



మహిళలు యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని తంగళ్ళపల్లి సర్పంచ్ మోర లక్ష్మీరాజం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కండేయ దేవస్థానంలో యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.. మహిళలకు టైలరింగ్ మగ్గం వ,ర్క్ జ్యూట్ బ్యాగుల తయారీ, సీసీ కెమెరా టెక్నీషియన్, బ్యూటీషియన్, ఇమిటేషన్ జ్యువలరీ, ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ, పచ్చళ్ళు కారంపొడులు మసాలా దినుసుల తయారీ, పుట్టగొడుగుల పెంపకం, ఏసీ మెకానిక్ ఫోర్ వీలర్ బేసిక్ మెకానిజం లాంటివి నేర్పిస్తారు అన్నారు. 19 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల వయసుగల మహిళలు అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు రెడ్డి కీర్తన, జిందం సంతోష్, గంగ హనుమండ్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ కులర్ వితరణ

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పూర్వ విద్యార్థి, లయన్స్ క్లబ్ సభ్యులు జలగం సత్యనారాయణ తన తండ్రి జలగం కాంతారావు జ్ఞాపకార్థం వేసవికాలంను దృష్టిలో ఉంచుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు సోమవారం వాటర్ కులర్ వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి చదువుకున్న పాఠశాల సహకారం అందించాలనే ఉద్దేశ్యంతో వేసవికాలంను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు చల్లని వాటర్ అందించాలని వాటర్ కులర్ ను ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది జలగం సత్యనారాయణను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బండి యాదగిరి, జిల్లా కోఆర్డినేటర్ గడప రఘుపతి, లయన్స్ క్లబ్ సభ్యులు అంబటి శంకర్, కొమురె శంకర్ లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రేరణతో క్రీడా మహోత్సవ పోటీలు

**సూర్య చందుర్తి**



వేములవాడ నియోజకవర్గంలోని శత్రాజూపల్లి గ్రామంలో జరిగిన ప్రధాన మంత్రి సంసద్ క్రీడామ హోత్సవం లో చందుర్తి మడల కేంద్రానికి చెందిన యువత వాలీబాల్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచారు. క్రీడాకా రులు రజినీ కాంత్, శ్రీహరి, ఆసిఫ్, గౌతమ్, గంగాధర్, హర్ష లను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మాజీ ఉప సర్పంచ్ చిర్రం తిరుపతి మాట్లాడుతూ యువత చెడు వేసనలకు దూరంగా ఉండి, దేశభక్తి తో క్రమశిక్షణతో జీవిస్తూ ఇలాంటి ఎన్నో విజయాలను అందుకోవాలని అన్నారు.

## భూభారతిలో నిలిచిపోయిన గిఫ్ట్ డీడీల రిజిస్ట్రేషన్ లు

**సూర్య బోయినపల్లి**




రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం భూభారతిలో గిఫ్ట్ డీడీల రిజిస్ట్రేషన్ లు ఆగిపోవడంతో ఇబ్బం దులు ఎదుర్కొంటున్న రైతులు. గత 20 రోజుల నుండి గిఫ్ట్ డీడీ రిజిస్ట్రేషన్ లు చేయించుకొనటానికి మీ సేవలకు వెళ్లిన రైతులు ఆన్లైన్ సర్వర్ సతాయించగా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని సర్వర్ సమస్యను పరిష్కరించాలని పలు గ్రామాల ప్రజలు కోరుచున్నారు.

## నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలి

**-నాగరాజు**

**సూర్య తంగళ్లపల్లి**

అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించుకోవడానికి రూ 5 లక్షలు ప్రభుత్వం మంజూరు చేయాలని సిపిఐ తంగళ్ళపల్లి మండల కార్యదర్శి సోమ నాగరాజు అన్నారు. ఈ మేరకు తంగళ్ళపల్లి లోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఎమ్మార్వో విజయ ప్రకాష్ రావుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. నిరుపేదలు ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, ప్రకాష్, శంకర్, రాజయ్య, పోచవ్వ, అంజలి తదితరులు పాల్గొన్నారు

## వాణినికేతన్ హైస్కూల్ లో ముందస్తు హోలీ సంబరాలు

**సూర్య.ఇల్లంతకుంట**

మండల కేంద్రమైన ఇల్లంతకుంట వాణినికేతన్ హైస్కూల్లో ముందస్తు హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో సోమవారం ఒకరికొకరు రంగులు పులుముకుని అభినందనలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హోలీ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే వారి జీవితాలు సప్తవర్ణ శోభితాలు అవుతాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, సంతోష్, తిరుపతి, రమేష్, రాజు, సుమంగళి, శోభ, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి, స్వాతి, రేణుక, జలజ, శాంత, పద్మ, రేణుక, సునీత, షమీమా లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



# హోలీ పండుగను సురక్షితంగా జరుపుకోండి

### - మతసామరస్యాన్ని పాటించండి - డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి
### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా ప్రజలు హోలీ పండుగను ఆనందభరితంగా, సురక్షిత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. హోలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరఫున భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువకులు అత్యుత్సాహం ప్రదర్శించకుండా ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని, స్టంట్లు చేయడం, ముగ్గురు, నలుగురు ఒకే వాహనంపై ప్రయాణించడం, బైక్‌లకు సైలెన్సర్ తొలగించి నడపడం వంటి చర్యలు ప్రమాదకరమని అదేవిధంగా మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, హోలీ రోజున మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. హోలీ వేడుకల సందర్భంగా జిల్లాలో విస్తృత స్థాయిలో పోలీస్ పెట్రోలింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. పండుగ సందర్భంగా ఇతరులపై బలవంతంగా రంగులు వేయడం, అసభ్యంగా ప్రవర్తించడం, మహిళలను వేధించడం, గొడవలు సృష్టించడం, సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హోలీ అనంతరం స్నానాల కోసం చెరువులు, కాల్వలు, అధిక నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాలు, లోతైన నీటిలోకి వెళ్లడం ప్రమాదకరమని గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు పాటించాలని సూచించారు.జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవంతో ఇతర మతాల వారిని గౌరవిస్తూ, మతసామరస్యంతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# జాతీయ స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



దేశంలోని ఓసిల స్థితిగతులను అధ్యయనం చేసి అగ్రవర్ణాల్లోని పేదలను ఆదుకోవడానికి జాతీయ స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలనీ ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్నలు డిమాండ్ చేశారు.సోమవారం జగిత్యాల దేవిశ్రీ గార్డెన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓసిల్లో చాలా వరకు పేదలున్నారని, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని, గత 14 ఏళ్లుగా శాంతియుతంగా పోరాడుతున్నామని,కేంద్ర ప్రభుత్వం అలోచించి 10 శాతం ఈడబ్ల్యూఎస్ అగ్రవర్ణాలకోసం అమలు చేసిందన్నారు. రాష్ట్రంలో 21 శాతం ఓసిలున్నారని, మాకు రిజర్వేషన్ల ఫలాలు అందడం లేదన్నారు.ఓసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో గత నెల 23న న్యూఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన మహా ధర్నా విజయవంతం అయిందని దీంతో కేంద్రంపై ఒత్తిడి పెంచామని కిషన్ రెడ్డి, రాజన్న లు వివరించారు.ఆనాడు 10 ఏళ్ల కోసం అమలు చేసిన రిజర్వేషన్లు 75 ఏళ్ళు దాటినా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు స్వార్థ రాజకీయాలకోసం పెంచుతు వస్తున్నాయని, దీంతో ఓసి లకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయరంగాన్ని ఉపాధిహామీ పథకానికి అనుసంధానం చేయాలనీ, ప్రభుత్వాలు ఈ దిశలో ఆలోచించాలన్నారు.ఈడబ్ల్యూఎస్ సరిఫికెట్ ఆదాయ పరిమితి 10 లక్షలకు పెంచుతూ ఐదేళ్ళ కాలపరిమితితో కూడిన సర్టిఫికెట్లు జారీ చేయాలన్నారు.రైతులకు ప్రమాద భీమా వయస్సును 70 ఏళ్లకు పెంచి ఇన్సూరెన్స్ వర్తించేలా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని వారు సూచించారు.ఓసి వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇందుకు ఓసి వర్గాల్లోని యువత, మహిళలు రైతులు, ఉద్యోగులు ముందుకు రావాలని కిషన్ రెడ్డి, రాజన్నలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జగిత్యాల రెడ్డి జన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కోప్పెర వెంకట్ రెడ్డి, ఓసీ నేతలు పుల్లూరి సత్యనారాయణ, దేవరశెట్టి జనార్దన్, బండారి చంద్రశేఖర్, సిరిసిల్ల వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై చిన్నారుల్లో చైతన్యం

### - వ్యాసరచన పోటీలతో సందేశం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆఫ్ ఎక్సెన్సీ పాఠశాలలో ఆర్టీసీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో వ్యాసరచన పోటీలు నిర్వహించడం విశేషంగా నిలిచింది. సుమారు 200 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రోడ్డు నియమాల పాటింపు, సురక్షిత డ్రైవింగ్ అవసరం, ప్రమాదాల నివారణ, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం వంటి అంశాలపై చక్కటి వ్యాసాలు రచించారు. చిన్నారుల ఆలోచనా విధానం, సామాజిక బాధ్యత పట్ల చూపిన చైతన్యం నిర్వాహకులను ఆకట్టుకుంది. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ బహుమతిని 9వ తరగతి విద్యార్థిని ఎ. వర్షా రాణి అందుకోగా, ద్వితీయ బహుమతిని 6వ తరగతి విద్యార్థి జి. హరి చరణ్, తృతీయ బహుమతిని 6వ తరగతి విద్యార్థి జి. కార్తిక్ అందుకున్నారు. విజేతలను సభికులు హర్షధ్వానాలతో అభినందించారు.కార్యక్రమానికి డిపో మేనేజర్ కె. కల్పన, స్టేషన్ మేనేజర్ బి. రవీంధర్ రావు, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.జె. రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.పాఠశాల ప్రిన్సిపాల్ అనగల్ల రాజేందర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్నారులు ఇప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగించడం వంటి సాధారణ నియమాలను పాటిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చని, “మన భద్రత మన చేతుల్లోనే ఉంది” అని స్పష్టం చేశారు. భారతీయ నాగరిక విద్యాసమితి విద్యాసంస్థల అధినేత కాసుగంటి జగదీశ్ చందర్ రావు విద్యార్థులను అభినందిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో బాధ్యతాయుత పౌరులను తీర్చిదిద్దేందుకు దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై చైతన్య సందేశాన్ని విస్తరించారు.

# హోలీ వేడుకలలో సహజ రహిత రంగులను వాడాలి

**సూర్య కోరుట్ల రూరల్**

ఏఖీన్ పూర్ విద్యార్థులు హోలీ పండుగలో ఇలాంటి రసాయన సింథటిక్ రంగులు వాడకూడదని రసాయనాల వల్ల చర్మ సమస్యలు ఏర్పడుతాయని, వాటికి బదులు సహజ రంగులను తయారీ చేయడం జరిగింది. మందార ఆకులు, పూలు, పసుపు ఇతర సహజ రహిత పదార్థాలతో తయారు చేసిన రంగులను వాడి పర్యావరణానికి మన ఆరోగ్యాలపరంగా పర్యావరణ హితంగా ఉంటాయని ప్రధానోపాధ్యాయుడు మార్గం రాయల్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

### - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 62 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, జెడ్పిసి ఓ గౌతమ్ రెడ్డి, డిఆర్‌డిఓ రఘువరన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మురుగు కాలువలో చెత్త వేయకూడదు

### - కౌన్సిలర్ మహేష్

**సూర్య మెట్‌పల్లి**



వార్డులోని మురుగు కాలువలలో చెత్త వేయకుండా మున్సిపల్ వాహనాలకు అందించాలని కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ ప్రజలకు సూచించారు. సోమవారం పట్టణంలోని 11వ వార్డులో ప్రత్యేక పారిశుధ్య పనులను నిర్వహించారు.పారిశుధ్య సిబ్బంది వార్డులోని పలు కాలనీల్లో మురికి కాలువలను శుభ్రం చేశారు. మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించారు. రహదారులను శుభ్రం చేయించారు.

# ఆలయ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి

**సూర్య రాయికల్**



రాయికల్ మండలంలోని చింతలూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో స్వామివారి కళ్యాణం, జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వేణుగోపాల స్వామివారిని దర్శించుకొని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు గోపి రాజిరెడ్డి,రమేష్ నాయక్ అంజిత్ రెడ్డి మోహన్ రావు,తంగేళ్ల రమేష్,చింతలపల్లి గంగారెడ్డి, కొయ్యడి మహిపాల్ రెడ్డి,ప్రభాకర్,సాగర్,మంగీలాల్,రాహుల్,బాబు రావు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన మెట్పల్లి ఆర్డివో

**సూర్య జగిత్యాల అర్బన్**



మెట్‌పెల్లి డివిజన్ ఆర్డీవోగా నూతన బాధ్యతలు స్వీకరించిన జి.నరసింహరావు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని,ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేయాలని, రెవెన్యూ సంబంధిత సమస్యలను సమయానికి పరిష్కరించాలని, జిల్లా అభివృద్ధికి పరిపాలనా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు.

# ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

**సూర్య మంథని**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతివేడుకలను మంథనిలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు తో పాటు మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, పార్టీ



కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు స్వర్గీయ శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ చేసి, శానిటేషన్ సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. అనంతరం మంథని బస్టాండ్ లో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు మాట్లాడుతూ, శ్రీపాదరావు గారి ఆశయా లను కొనసాగిస్తూ, ప్రజాసేవలో ముందుండటం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## శ్రీపాదరావు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి

**సూర్య సుల్తానాబాద్**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. శ్రీపాదరావు 89 వ జయంతి వేడుకలను పట్టణంలోని స్థానిక చౌరస్తా వద్ద ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నుండి శాసన సభ స్పీకర్ వరకు ఎదిగి మారుమూల గ్రామాల ప్రాంతాలను అభివృద్ధి చెందేందుకు కృషి చేశారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ చైర్మన్ బిరుదు రాధ కృష్ణ, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, పన్నాల రాములు, చిలుక సతీష్ , జానీ, కౌన్సిలర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ను కలిసిన కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని

**సూర్య-అంతర్గాం**



రామగుండం మున్సిపల్ కార్పొరే షన్ 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని-రవి సోమవారం అంతర్గాం తహసీల్దార్ తూమ్ రవీందర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం తహసిల్దార్ ను మొదటిసారిగా కలవడం జరిగినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా లింగాపూర్ గ్రామా నికి సంబంధించిన భూమి సమస్యలు, ఇతర పెండింగ్ అంశాల పరిష్కా రానికి రెవెన్యూ శాఖ సహకారం అందించాలని తహసీల్దార్‌ను కోరినట్లు రజిని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రాధాన్యమని, అధికా రుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. వారి వెంట పల్లికొండ తిరుపతి, పిట్టల రాములు, గుర్రం రాజలింగు, అరకూటి నంబయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీ సానుకూల వాతావరణంలో జరిగింది.

## బీసీ రక్షణ చట్టం తేవాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




బీసీలకు రక్షణ చట్టం తేవాలని పెద్దపల్లి బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్ డిమాండ్ చేశారు. తెలంగాణాలో రోజు రోజుకు బీసీలపై సామాజిక దాడులు, బహిష్కరణలు, వేధింపులు, హత్యలు, అఘాయిత్యాలు ఎక్కువ అయ్యాయని కొండి సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకుగాను బీసీ రక్షణ చట్టం రూపొందించి, రాష్టంలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల నల్గొండ జిల్లాలో చోటు చేసుకున్న అనాగరిక చర్య, ఎలక్షన్లలో కిడ్నాప్ లు, బెదిరింపులు, ఇబ్రహీం పట్నం మున్సిపల్ ఎన్నికల్లో చైర్మెన్ బీసీ అభ్యర్థి కిడ్నాప్, జనరల్ స్థానాల్లో పోటి చేసిన బీసీ అభ్యర్థులకు బెదిరింపులు, మొన్న కుమ్మర మల్లన్న జాతరలో పసికందు హత్య తదితర ఘటనలను చూస్తే బీసీలకు రక్షణ లేకుండా పోయిందానిపిస్తుంది. అందుకే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలాగా, బీసీ రక్షణ చట్టం అమలు చేసేలా ఉద్యమాలు రూపొంది స్తామని తెలిపారు. పక్క రాష్టం ఆంధ్రప్రదేశలో బీసీ రక్షణ చట్టం అమల్లోకి రానుందని, తెలంగాణలో కూడా బీసీ రక్షణ చట్టం చేసి, బీసీలకు అండగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఓ పత్రిక ప్రకటనలో కోరారు.

## మానసిక వికలాంగుల పాఠశాలలో శ్రీపాదరావు జయంతి వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మాజీ సభాపతి స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతిని పురస్కరి ంచుకొని సోమవారం జిల్లా కేంద్ర ంలోని స్ఫూర్తి మానసిక వికలా ంగుల పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశిపాక ప్రశాంత్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థుల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ శ్రీపాదరావు పేదలు, అణగారిన వర్గాల కోసం చేసిన సేవలు మరువలేనివని, ఆయన జయంతి వేడుకలను పిల్లల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈదునూరి విజయ్, దొడ్డుపల్లి రాజేష్, అభినయ్, శివ, సన్నీ, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు మోటారు ఏర్పాటు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని 7వ వార్డులో నీటి ఎద్దడి నివారణకు నూతన బోర్ పంపును సోమవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పివిరావు ప్రారంభించారు. ఈ ప్రాంతంలో నీటి ఎద్దడి ఉందని గ్రామస్తుల అభ్యర్థన మేరకు నూతన మోటార్ ను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.



ఈ కార్యక్రమంలో 7వ వార్డు సభ్యురాలు కండే సాహితీ పోశం ,పత్తి దామోదర్, మాజీ వార్డు సభ్యులు బొంగరాల రవి, భోగ సతీష్, కడమంచి రాజు, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది కొండా శంకర్, ఖండే సంజీవ్, బెజ్జాల అనిల్, స్థానికులు నరిరెడ్డి వెంకన్న, నరివెడ్డి శ్రీనివాస్, ఎండి రహీం పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు గారి 89వ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయరమణా రావు ఈ వేడుకల్లో పాల్గొని, శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహం ఎమ్మెల్యే నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి శ్రీపాదరావు చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో 'స్టార్ పెర్ఫార్మర్' అవార్డుల ప్రదానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందిని ప్రోత్సహించేందుకు ప్రతినెల అందజేసే 'స్టార్ పెర్ఫార్మర్' అవార్డులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు సోమవారం ఘనంగా ప్రదానం చేశారు. సిబ్బంది పనితీరును మెరుగుపర్చడం, అంకితభావంతో పనిచేసే వారిని గుర్తించడం ఈ అవార్డు ముఖ్య ఉద్దేశమని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు. మార్చి నెలకు గాను తమ విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన శ్రీమతి ఎన్. మాధవి (ఫీమేల్ నర్సింగ్ ఆర్డర్లీ), శ్రీమతి బి. విజయ (శానిటేషన్ స్వీపర్) లను 'స్టార్ పెర్ఫార్మర్' అవార్డులకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ వారికి అవార్డులు అందజేసి అభినందించారు. అంతరం మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఉత్తమ సేవలు అందించే వారికి గుర్తింపు ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన సేవలు అందించడంలో సిబ్బంది కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జమున ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రినిటీలో ముందస్తు హోలీ సంబరాలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలం లోని కాసులపల్లెలో ట్రినిటీ ఉన్నత పాఠశాల చిన్నారి బాల బాలికలు రంగురంగుల రంగులతో హోలీ చిన్న కేలీల హోలీ హోలీ హోలీల రంగుల హోలీ నృత్యాలు చేస్తూ ముందస్తుగా హోలీ పండుగ సంబరాలు చేసుకున్నారు. ఐకమత్యాన్ని పెంపొందించి సోదర సోదర తత్వాన్ని పెంపొందించి ప్రతి ఒక్కరి జీవితాల్లో ఇంద్ర ధనస్సులో ఉషస్సులు ఉదయించి స్నేభాగంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కలిసి ఆడి పాడి ఆనందించి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అడ ప బాపురెడ్డి , విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# మహాత్మనగర్‌లో ఘనంగా కామదహన కార్యక్రమం



**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామంలో కామదహన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులు పాల్గొని సంప్రదాయ విధానంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో బోనాల వెంకటేష్, చెట్టి మల్లయ్య, బోనాల కనకయ్య, శివశంకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు, చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## లో వోల్టేజ్ సమస్య నివారణకు మినీ ట్రాన్స్ఫార్మర్లు

**- ఏడీఈ వంగల వెంకటనారాయణ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



లో-వోల్టేజ్ సమస్య నివారణకు మినీ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని మంథని విద్యుత్ ఏ డి ఈ వంగల వెంకటనారాయణ అన్నారు. సోమవారం రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో 25 కే.వి మినీ ట్రాన్స్ఫార్మర్ను సర్పంచ్ పల్లె ప్రతిమ-పివిరావు, ఏఈ కొరండ్ల మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతి గ్రామంలో లో వోల్టేజ్ సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పెద్ద విద్యుత్ పోల్స్ ,మిడిల్ పోల్స్ వేయాలని, డామేజ్ పోల్స్ తొలగించి ౼హదీ కేబుల్ వేయాలని రత్నాపూర్ ఫీడర్ వేరు చేయాలని, మరిన్ని మినీ ట్రాన్స్ఫార్మర్లు ఇవ్వాలని ఏడీఈ కి సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భద్రపు ప్రవళిక-ప్రశాంత్, వార్డు సభ్యులు పబ్బ స్రవంతి వెంకటేష్, సబ్ ఇంజనీర్ కుమ్మరి కుంట సతీష్, లైన్ ఇన్స్పెక్టర్ ఉడుత భూమయ్య, లైన్ మెన్ బంగారు శివకుమార్, ఏఎల్ఎం లు తిప్పిరిశెట్టి రమేష్, ఈశ్వరోజ ప్రభాకర్, స్థానిక నాయకులు సందెవేన కుమార్, భోగి సతీష్, పబ్బ మొగిలి, ఇజ్జగిరి సంపత్, అబ్బా చంద్రయ్య, గుండా చందన్ కుమార్ పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశాల కోసం గిరిజన బాల బాలికల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

స్పోర్ట్స్ పాఠశాలలో 5వ తరగతి ప్రవేశం కోసం ఆసక్తి గల గిరిజన బాల, బాలికలు తమ దరఖాస్తులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, కరీంనగర్ కార్యాలయంలో సమర్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి యన్.దివాకర్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ అర్హత గల గిరిజన విద్యార్థిని, విద్యార్థులను వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయిన్ పల్లి, హైదరాబాద్, స్పోర్ట్స్ పాఠశాలలలో బ్యాక్ లాగ్ మొత్తం 21 ఖాళీలు 2026-27 సంవత్సరమునకు గాను 6వ తరగతి లో 9 ఖాళీలు లంబాడ బాలురు-1, బాలికలు -2, కోయ బాలురు-1, గోండు బాలురు-1, కోలం బాలురు-1, చెంచు బాలికలు-2, నాయక్ పోద్ బాలురు-1,7వ తరగతిలో 5 ఖాళీలు, గోండు బాలికలు-1, కోలం బాలురు-1, చెంచు బాలురు-1, నాయక్ పోద్ బాలికలు-1, బీసీ బాలురు-1, ఎనిమిదో తరగతిలో 5 ఖాళీలు, లంబాడ బాలికలు-3, చెంచు బాలికలు-1 ఎస్సీ బాలికలు-1, 9వ తరగతిలో లంబాడ బాలురు 2 ఖాళీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని ఆసక్తి గల గిరిజన బాల, బాలికలు తమ దరఖాస్తులు ఈనెల 12లోగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, కరీంనగర్ కార్యాలయ పని వేళల్లో సమర్పించాలని, విద్యార్థుల వయస్సు 2026ఆగస్టు 31 నాటికి (9) నుండి (11) సంవత్సరాల లోపు ఉండాలని జిల్లా స్థాయి కమిటి ద్వార దేహ దారుడ్య పరీక్షల అనంతరం ఎంపిక చేయబడుతుందని, 13మార్చి నుంచి 18 మార్చి వరకు ఎంపిక ప్రక్రియ ఉంటుందని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 8686451313 నందు సంప్రదించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ముందస్తు హోలీ పండుగ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



మండల కేంద్రంలో గల ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా ముందస్తు హోలీ పండుగ వేడుకలను జరుపుకోవడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థి , విద్యార్థులు రంగులు చల్లుకుంటూ ఆనంద డోలాలు విల్లగురిచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల యొక్క జీవితాలు కూడా కలర్ ఫుల్ గా సాగాలని కొనియాడారు అనంతరం విద్యార్థి, విద్యార్థులు ఒకరికొకరు రంగులు పూసుకుని ఆనందాన్ని పంచుకున్నారు. మనలో ఉన్నటువంటి అహాన్ని విడనాడి సంతోషమైన జీవితాలను గడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజమణి, భూలక్ష్మి, గౌతమి, సుమ, ప్రియాంక, నాగరాణి, చామంతి, రజిత, తదితరులు పాల్గొన్నారు

## తాటి చెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఇల్లందుల రవీందర్ గౌడ్ తాటి చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం రాత్రి 7:30 గంటల ప్రాంతంలో కల్లు గీసేందుకు చెట్టు ఎక్కిన రవీందర్ గౌడ్, ప్రమాదవశాత్తు పట్టుతప్పి కిందపడిపోయారు. వెంటనే గమనించిన తోటి గౌడ కులస్థులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించి రవీందర్ గౌడ్‌ను హుటాహుటిన కరీంనగర్‌లోని ప్రతిమ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఆయన తొడ ఎముక విరిగినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం ఆయనకు చికిత్స అందుతోందని, ఆరోగ్యం నిలకడగానే ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## మల్యాల రాధమ్మ కుటుంబానికి కృతజ్ఞతగా సర్టిఫికెట్ అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన మల్యాల రాధమ్మ కుటుంబ సభ్యులు తీసుకున్న మానవతా దృక్పథ నిర్ణయాన్ని అభినందిస్తూ వారికి కృతజ్ఞతగా సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ అఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో క్లబ్ డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి సమన్వయంతో సదాశయ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించబడింది. ఈ సందర్భంగా క్లబ్ డైరెక్టర్ గంట వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ కుటుంబ సభ్యుల నిర్ణయాన్ని ప్రశంసిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలిచే చర్యలను ప్రతి కుటుంబం ప్రోత్సహించాలని పేర్కొన్నారు. మల్యాల రాధమ్మ కుమారులు శ్రీనివాస్, గణపతి, రాం శంకర్, కృష్ణమూర్తి, ఇతర కుటుంబ సభ్యులకు సన్మానపూర్వకంగా కృతజ్ఞత సర్టిఫికెట్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్,కటా రాజేందర్, సమ్మయ్య తదితరులు హాజరై కుటుంబ సభ్యులను అభినందించారు.





## 'ఊషన్నపల్లి ప్రభుత్వప్రాథమిక పాఠశాలలో ఘనంగా ముందస్తుగా హోలీ సంబరాలు'

**- పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబాలు**

**- ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య.**

**సూర్య కాల్వశ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ముందస్తుగా పిల్లలు హోలీ సంబరాలు ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పిల్లలు రకరకాల రంగులను ఒంటిపై చల్లుకుంటూ, ముఖానికి పూసుకుంటూ ఆనందోత్సాహాల మధ్య హోలీ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ సంస్కృతీ, సంప్రదాయాలు మన దేశ వారసత్వ సంపదలని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పిల్లలు సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుకుంటూనే శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. పిల్లల ఆనందం, వారి మానసిక వికాసం కోసం ఇలాంటి వినూత్న కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని డబ్బులు పెట్టి కొనుక్కునే చదువులు మానుకోవాలని,సకల సౌకర్యాలతో నాణ్యమైన ఉచిత విద్యనందించే సర్కారు బడి చదువులే మేలని, అందువల్ల పిల్లలందరినీ ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చదివించాలని ఆయన తల్లిదండ్రుల్ని కోరారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, ఉపాధ్యాయినులు మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, గోపిశెట్టి సుప్రియ, విద్యార్థినీ, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.




## ఆనందానికి చిరునామాగా నిలిచిన అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ (S6 క్యాంపస్) "అనంతార"

**సూర్య కరీంనగర్**

వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ (S6 క్యాంపస్) మైదానంలో "అనంతార" వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సరస్వతి మాతకు పూజ చేసి జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని, తల్లిదండ్రులు పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచి వారి భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు.విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోగా, ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముత్తారంలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

**- సీనియర్ నాయకులకు సన్మానం**

**సూర్య ముత్తారం**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సభాపతి స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలను ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్యల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీపాదరావు హయాం నుండి ఇప్పటివరకు పార్టీలో క్రమశిక్షణతో, క్రియాశీలకంగా పనిచేస్తున్న సీనియర్ నాయకులు చేరాల వెంకట్రాజ్యం, మహమ్మద్ హుస్సేన్, అంబటి చంద్రమౌళిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ఎస్సీ, బీసీ, మైనార్టీ, కిసాన్ సెల్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రీపాదరావు వేసిన బాటలోనే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యలు పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్‌ను కలిసిన టీయూడబ్ల్యూజే జిల్లా శాఖ**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు సంబంధించిన ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టి యు డబ్ల్యు జే- ఐ జేయు) జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కొయ్యడ చంద్రశేఖర్ కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ను యూనియన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 అక్టోబర్ 8న మంత్రి హోదాలో ప్రస్తుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కొత్తపల్లి మండలం చింతకుంట మల్కాపూర్ గ్రామ శివారులోని ఎస్ఆర్ఎస్పీకి సంబంధించిన 118 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు సంబంధించిన పట్టాలు ఇచ్చారని తెలిపారు. వారితోపాటు ప్రొసీడింగ్ లేకుండా మరో 31 మందికి కూడా పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. అయితే పట్టాలు తీసుకున్న వారిలో కొందరు అనర్హులు ఉన్నారని ఫిర్యాదు రావడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టినట్లు తెలిపారు. అట్టి విచారణ పూర్తయ్యే వరకు జర్నలిస్టులు ఎవరు కూడా వారికి ఇచ్చిన స్థలాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని ఆదేశించినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ కు తెలియజేశారు. అయితే రెండు సంవత్సరాలుగా ఆ విచారణ ఎంతవరకు వచ్చిందన్నది నేటికీ అధికారులు వెల్లడించలేదని తెలిపారు. అధికారుల ఆదేశాలను పాటిస్తూ జర్నలిస్టులు ఎవరు కూడా వారి స్థలాల్లో నిర్మాణాలు చేపట్టాలేదని అయితే ఆ స్థలాలను కొందరు ఆక్రమిస్తున్నారని మరికొన్నిచోట్ల చనిపోయిన వారిని ఖననం చేస్తున్నారని తెలిపారు. ఈ స్థలానికి సంబంధించి ఎస్సారెస్పీ నుంచి ఎన్ఓసి లేదని ఫైలు నీటిపారుదల శాఖ అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. సత్వరమే కలెక్టర్ స్పందించి అర్హులైన జర్నలిస్టులకు ఇట్టి స్థలాల్లో నిర్మాణాలు చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గాజుల వెంకటేష్, ఉపాధ్యక్షులు ఏ శైలెందర్ రెడ్డి, ఎండి షకూర్, సంయుక్త కార్యదర్శి దాడి సంపత్, కార్యవర్గ సభ్యులు జన్నారం శ్రీనివాస్,సబ్ కమిటీ సభ్యులు బి సతీష్, ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,పూదరి వెంకటేష్, హాసన్, సలీం,టీ శరత్ రావు, కృష్ణ, కిరణ్, మోసిన్, రఘు నందనరావు, సంజీవ్, బి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ జానపద కళలకు ప్రతీక... జాజిరి ఆట

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ ప్రాంతంలోని జానపద కళారూపాలకు ప్రత్యేకగా జాజిరి ఆట నిలుస్తుంది. తెలంగాణ పల్లెల్లో పాల్గుణ మాసంలో కాముని పున్నంకు ముందు 9 రోజులపాటు పిల్లలు ఆడుకునే ఆటను జాజిరి ఆట అంటారు. జాజిరి ఆట గ్రామీణ ప్రాంతంలోని సాంస్కృతిక సాంప్రదాయాలను తెలియజేసే ఆట. ఇది పిల్లల్లో ఐక్యతను, సహకార భావాన్ని పెంపొందిస్తుంది. జాజిరి ఆడే పిల్లలు ఒక టీం గా ఏర్పడి రెండు కర్రలు తీసుకొని లయబద్ధంగా కొడుతూ పాటలు పాడుతారు. పాల్గుణ మాసంలో పిల్లలు ఇల్లిల్లు తిరుగుతూ పాటలు పాడుతూ డబ్బులు లేదా బియ్యం ఇతర వస్తువులు తీసుకుంటారు. వీటిని చివరి రోజున అందరూ కలిసి సమానంగా పంచుకుంటారు. "కోతి పుట్టింది ఎందుకు... కొమ్మలెక్కేటందుకు... నారచీరుడు ఎందుకు... రథం కట్టేటందుకు..",జాజిరి జాజిరి...జాజిరి జాజా... ఈరన్న బల్లికోడే... వీర గంధం పూసుకుని... జామ చెట్ల పండబోతే... చిన్ని పాపకు తేలు కుట్టే.... మందులు తేరా మామ కొడకా...," అంటూ పిల్లలు రకరకాల పాటలు పాడుతుంటారు. చివరి రోజున తొమ్మిది రోజులపాటు ఆడిన కర్రలను తీసుకొని గ్రామం నడిబొడ్డులోని దేవాలయం ముందు వాటిని దహనం చేస్తారు. కామాడా కాల్చిన తెల్లవారి హోలీ పండుగను జరుపుకోవడం ఆనవాయితీ.కామడ ఆట...ఇది కూడా హోలీ పండుగ ముందు తొమ్మిది రోజుల పాటు మహిళలు బాలికలు ఆడే ఆట. కామడాడే బాలికలు మహిళలు లయబద్ధంగా చేతులుతో చప్పట్లు కొడుతూ పాటలు పాడుతారు. కామడ కామాడా... ఉల్లా... పిల్లలు ఎందరు... ఉల్లా... అంటూ పాటలు పాడుతారు. తెలంగాణ గ్రామీణ ప్రాంత కళారూపాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

# జిల్లా కలెక్టర్‌ని కలిసిన టీఎన్జీవోల సంఘం నాయకులు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చిత్ర మిశ్రాని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కి పుష్పగుచ్ఛం అందజేసి, జిల్లా ఉద్యోగుల తరపున హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ ఎన్జీవోల సంఘం 2026 సంవత్సర డైరీని అందజేశారు.అదే విధంగా మార్చి 7వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని టీఎన్జీవోల సంఘ భవనం, మంకమ్మతోటలో నిర్వహించనున్న మహిళా దినోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ ని సాదరంగా ఆహ్వానిస్తూ మహిళా దినోత్సవం రోజున మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సెలవు ప్రకటించాలని కోరారు అదే విధంగా ఉద్యోగుల సమస్యలపై కూడా చర్చించారు. మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆ సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరవుతానని సానుకూలంగా స్పందిస్తూ "తప్పకుండా వస్తాను" అని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జిల్లా పరిపాలన ఎల్లప్పుడూ సహకరిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగేం లక్ష్మణరావు గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ అసోసియేట్ అధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రాష్ట్ర నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి రాగి శ్రీనివాస్ సర్దార్ హర్మీందర్ సింగ్ మహిళా నాయకులు,శారద సునీత సబితా పట్టణ సంఘం అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి వెలిచాల సుమంతరావు రూరల్ అధ్యక్షులు కోడూరి వాస్తవిక్ గౌడ్ కార్యదర్శి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్ కార్యదర్శి నాగరాజు నాయకులు కోట రామస్వామి శంకర్ రమేష్ గౌడ్ ప్రసాద్ రెడ్డి పాలవేదు శ్రీనివాస్ విజయలక్ష్మి హరిప్రియ శైలజ సరిత స్వర్ణలత రాజేష్ కరుణాకర్ లవ కుమార్ ప్రదీప్ పాండు మల్కా రాజేశ్వరరావు నగేష్ గౌడ్ శంషుద్దీన్ కయ్యం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హిమ్మత్ నగర్ పాఠశాలలో ప్రకృతి సిద్ధమైన రంగులతో హోలీ వేడుకలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సోమవారం హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మార్కెట్ లో దొరికే రసాయన రంగులకు దూరంగా ఉంటూ, పర్యావరణ హితంగా గోగి పువ్వుల నుండి సేకరించిన సహజ సిద్ధమైన రంగులతో పండుగను నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం మాట్లాడుతూ... హోలీ పండుగ దేశవ్యాప్తంగా సోదరభావాన్ని పెంపొందించే పండుగ అని కొనియాడారు. దేశంలో ఉన్న వివిధ మతాలు, కులాల వారు అందరూ కలిసి భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ జరుపుకునే ఈ పండుగ, మనందరి మధ్య ప్రేమాభిమానాలను పెంచుతుంది అని ఆయన పేర్కొన్నారు. ప్రకృతి సిద్ధమైన రంగుల వాడకం వల్ల ఆరోగ్యం, పర్యావరణం రెండూ సురక్షితంగా ఉంటాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వేణు, రజితలతో పాటు అంగన్‌వాడీ టీచర్లు లావణ్య, స్వరూప, పాఠశాల ఆయమ్మలు సమ్మక్క, రాధమ్మ, అంగన్‌వాడీ విద్యార్థులు ఉత్సాహంగా రంగులు చల్లుకుంటూ పండుగను ఎంజాయ్ చేశారు.



# జిల్లా కలెక్టర్‌ను కలిసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రాని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ సహకారం అందిస్తాయని నరేందర్ రెడ్డి తెలిపారు. కలెక్టర్ అనుభవం జిల్లా పురోగతికి తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రధానమంత్రి సంసద్ క్రీడా పోటీలు ప్రారంభం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పార్లమెంట్ మెగా స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో భాగంగా అంబేద్కర్ స్టేడియంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రేరణతో ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం 2025-2026 కార్యక్రమంను ప్రారంభించిన కరీంనగర్ నగర పాలక సంస్థ మాజీ మేయర్ ప్రస్తుత డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మరియు 41వ డివిజన్ కార్పోరేటర్ నాంపల్లి శ్రీనివాస్,43వ డివిజన్ కార్పోరేటర్ పొన్నం లక్ష్మీ,10వ డివిజన్ కార్పొరేటర్ సాగాని కొమురయ్య, 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేష్,37వ డివిజన్ కార్పోరేటర్ కె.ఎపిపి చంద్ర, బిజెపి నాయకులు, బిజెపి శ్రేణుల పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, PCP-NDT Ac, చైల్డ్ హెల్ప్ లైన్ పోస్టర్లను ఆవిష్కరించారు. అదేవిధంగా పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన పెంపొందించేందుకు సిద్ధం చేసిన ప్రదర్శన బోర్డులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, సఖి కేంద్రం అడ్మిన్ లక్ష్మి, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ శ్రీలత పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు

**- పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్‌లో అధికారికంగా ఘనంగా మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలు నిర్వహించారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది.వేడుకలలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,కలెక్టర్ చిత్ర మిశ్రా, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాఖడే, లక్ష్మి కిరణ్,ఆర్డివో మహేశ్వర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,మాజీ శాసన సభ్యులు ఆరెపల్లి మోహన్,అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజ శేఖర్, ఎండి తాజ్, కార్పొరేటర్లు పలువురు సర్పంచులు ముఖ్య నాయకులు కార్యకర్తలు శ్రీపాద రావు అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్‌కు గోల్డెన్ నంది అవార్డు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త, కంటి పరీక్ష నిపుణులు తిప్పారపు శ్రీనివాస్‌కు ఆప్టోమెట్రిస్ట్ గోల్డెన్ నంది అవార్డు - 2026 లభించింది. మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అందించే పురస్కార వేడుకను ఆదివారం హైదరాబాద్ బిర్లా సైన్స్ మ్యూజియం భాస్కర ఆడిటోరియంలో శ్రీనివాస్‌కు మాజీ కార్మిక శాఖ మంత్రి బాబు మోహన్ అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొంత కాలంగా ఉచిత కంటి ఆపరేషన్ల కార్యక్రమం చేపట్టామని, దాని గుర్తుగా అవార్డు లభించిందని అన్నారు. అవార్డు రావడం పట్ల పలువురు ఆయనను అభినందించారు.

# క్రీడోత్సవాలతో వెలుగులోకి క్రీడాకారుల ప్రతిభ

**- ఏసిపి మాధవి**

**సూర్య, హుజురాబాద్**



క్రీడాకారులను ప్రోత్సహించడానికి క్రీడోత్సవాలు జరుపుతారని, పిఎం సంసద్ క్రీడా మహోత్సవాలతోనే క్రీడాకారుల ప్రతిభ వెలుగులోకి వస్తుందని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి అన్నారు. సోమవారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హుజురాబాద్ నియోజకవర్గం స్థాయి పిఎం సంసద్ క్రీడోత్సవాలను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్రీడాకారులలోని ప్రతిభను వెలికి తీయడం కోసం ప్రతి ఏటా పిఎం సంసద్ క్రీడా మహోత్సవం పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు.ఈ క్రీడోత్సవాల్లో పలు మండలాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. వీరికి వాలీ బాల్, కబడ్డీ, ఖోఖోతో పాటుగా అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహించారు. విజేతలకు చివరగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎంఈఓ విడపు శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ సారయ్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరి అంజయ్య, కబడ్డీ క్రీడాకారులు మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల ఎస్జీఎఫ్ కార్యదర్శి చిరుత శ్రీనివాస్, సొల్లు అనిల్, మున్సిపల్ కౌన్సిలర్లు కొలుగురు సుమలత, దామెర అనూష అనురాగ్, తూర్పాటి లక్ష్మీ దుర్గ, కొండ ప్రశాంతి, జమ్మికుంట కౌన్సిలర్ చందన శంకర్, పస్తాం కుమార్,బిజెపి కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, నాయకులు గుజ్జ శ్రీనివాస్, కార్యక్రమ అసెంబ్లీ ఇంచార్జీ, కార్యక్రమ కో ఆర్డినేటర్ కనుమల్ల గణపతి, నరసింహ రాజు, ఆకుల రాజేందర్, చైతన్య రెడ్డి, లావణ్య, మోటపోతుల వినయ్, రాకేష్, నూనె మనోజ్, శీలం శ్రీనివాస్, కొలకాని రాజు, బత్తిని నరేష్, మాజీ కౌన్సిలర్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విజన్ హై స్కూల్‌లో ఘనంగా ముందస్తు హోలీ సంబరాలు

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ రేకుర్తిలోని విజన్ హై స్కూల్‌లో విజన్ కిడ్స్ విద్యార్థిని, విద్యార్థులు ఈ రోజు ముందస్తుగా హోలీ వేడుకలు కలర్ ఫుల్‌గా జరుపు కొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ విచ్చేసి వివిధ రంగుల వలె విద్యార్థుల జీవితాలు వెలుగొందాలని, విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ముందస్తుగా హోలీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు రకరకాల కలర్లు తీసుకొచ్చి పాఠశాల ప్రాంగణంలోఆడిన రంగోలి ఆటలు, డాన్సులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సందవేణి వెంకట్, ఇంచార్జ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వివిధ కేసుల్లో 8 మంది బైండ్ ఓవర్

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం వివిధ కేసులలో 8 మందిని బైండోవర్ చేసినట్లు నిరంజన్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే ఇటీవల అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న గంట మల్లేష్, గంట లక్ష్మణ్ అనువారిని, అక్రమంగా ఇసుకను తరలిస్తున్న గన్ను రాకేష్ రెడ్డి, ఆస్త పురం విజయ్, నాగపురి అజయ్, నాగపురి రమేష్, పోలు గణేష్, బిజిలి చందు అనువారిని మరల ఎలాంటి చట్టవ్యతిరేకమైన పనులకు పాల్పడకుండా కరీంనగర్ రూరల్ తహసీల్దార్ ముందు హాజరు పరిచి లక్ష రూపాయల పూచికత్తుపై బైండోవర్ చేయడమైనది. ఎవరైనా చట్టవ్యతిరేకమైన పనులకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా ముందస్తు హోలీ సంబరాలు

**సూర్య కరీంనగర్**

కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్, కరీంనగర్‌లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్, అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణాల్లో ముందస్తు హోలీ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హోలీ పండుగ ఐక్యతకు ప్రతీకగా, కులమత భేదాలు లేకుండా ఆనందంగా జరుపుకునే రంగుల పండుగ అని ఆయన పేర్కొన్నారు. ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తూ హోలికా దహనం నిర్వహిస్తారని తెలిపారు.వేడుకల్లో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా "హోలీ భళే…భళే హోలీ" నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు

**సూర్య కొత్తపల్లి, కరీంనగర్ రూరల్**



కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన చిత్రా మిశ్రాను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కోకన్వీనర్, జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఫెడరేషన్ డైరీని కలెక్టర్‌కు అందించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని కోరారు. జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కలెక్టర్ కు వివరించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గాదె కరుణాకర్ రావు, నరేందుల ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్, నాయకులు సుదర్శన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో హోలీ వేడుకలు జరుపు కోవాలి

**- కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి**

**సూర్య కొత్తపల్లి**



ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా ప్రతి ఒక్కరు హోలీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ప్రజలకు హోలీ వేడుకలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన హోలీ గొప్ప మహోత్సవం అని ఈ వేడుకలను అందరూ పాల్గొని సుఖ సంతోషాలతో గడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అను మల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

## హనుమాన్ గుడి ఆవరణలో కొత్త బోర్ ప్రారంభం

**సూర్య చొప్పదండి**

చొప్పదండి మండలంలోని మంగళపల్లి గ్రామంలో ఉన్న హనుమాన్ గుడి ఆవరణలో భక్తుల సౌకర్యార్థం సర్పంచ్ పెద్దెల్లి శారద-సురేష్ ఆధ్వర్యంలో కొత్త బోర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దెల్లి శారద-సురేష్,ఉప సర్పంచ్ వెల్మ ఎవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు,రెండవ వార్డు సభ్యుడు ఓరుగల శేఖర్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెల్మ బాలకృష్ణారెడ్డి,గుడి పూజారి బైరి జనార్ధన స్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి సందర్భంగా అన్నదానం

**సూర్య కరీంనగర్**



మాజీ స్పీకర్, జనహృదయనేత శ్రీపాదరావు 89వ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీలోని వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు ఆదేశాల మేరకు 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మదా నర్సన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆకుల నర్మదా నర్సన్న మాట్లాడుతూ… శ్రీపాదరావు మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతిగా సేవలందించి పేదల పెన్నిధిగా నిలిచారని తెలిపారు. ప్రజా జీవితంలో ఆయన పాటించిన నిబద్ధత అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు మంత్రి శ్రీధర్ బాబు కృషి చేస్తున్నారని చెప్పారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం కందుగుల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ విద్యార్థులకు సోమవారం సర్టిఫికెట్ల ప్రధానం జరిగింది. గత నెలలో 100 శాతం పాఠశాలకు హాజరైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వీరన్న నాయక్ మాట్లాడుతూ…ప్రతిరోజు పాఠశాలకు రావడం వల్ల పిల్లల్లో క్రమశిక్షణ చదువు పట్ల శ్రద్ధ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, అంజలి, విద్యా కమిటీ చైర్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## యువసేన ఆధ్వర్యంలో దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**



దుద్దిల్ల శ్రీధర్ బాబు యువసేన ఆధ్వర్యంలో 89వ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి కరీంనగర్ కార్ఖానాగడ్డలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. యువసేన అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థినులకు పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేశారు.రాకేష్ చారి మాట్లాడుతూ… ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి స్పీకర్‌గా సేవలందించిన శ్రీపాదరావు రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. ఆయన ఆశయాలతో మంత్రి శ్రీధర్ బాబు ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేవల్లిలో గ్రామసభ

**సూర్య చొప్పదండి**



చొప్పదండి మండలంలోని రేవల్లి గ్రామంలో సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో గ్రామంలో ఉన్న సమస్యలపై చర్చించారు.అనంతరం గ్రామంలో ఉన్న పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలసి మధ్యాహ్నం భోజనం చేశారు. తదుపరి చైల్డ్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఆధ్వర్యంలో స్కూలుకు వెళ్లినటువంటి మారుతి అనే విద్యార్థినికి కౌన్సిలింగ్ నిర్వహించి రాగం పేటలో ఉన్న స్కూల్లో చేర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ ఇరుగురాల అంజయ్య,, గ్రామ కార్యదర్శి గంగా జామున,, వార్డ్ సభ్యులు,, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోయిన ఫోన్ అప్పగింత

**సూర్య కరీంనగర్**



జనవరి 28వ తారీఖున గంగాధర తిరుపతి అను వ్యక్తి తన ఫోన్ తీగల గుట్టపల్లిలో పోగొట్టుకొని రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా CEIR టెక్నాలజీ ద్వారా జగిత్యాల్లో ఉన్నదని కనుక్కొని రికవరీ చేయడం జరిగింది. సోమవారం నాడు రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి అట్టి ఫోన్ను సంబంధిత యజమాని అయిన తిరుపతికి అప్పగించారు.

# మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తే జైలు ఖాయం!

**-మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై కేసులు - కొనరావుపేట ఇంచార్జ్ ఎస్సై ఎల్లా గౌడ్**

**సూర్య కోనరావుపేట**

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని, ప్రాణాలను పణంగా పెట్టే వారిపై చట్టం ఉక్కుపాదం మోపుతుందని కొనరావుపేట ఇంచార్జ్ ఎస్సై ఎల్లా గౌడ్ హెచ్చరించారు. సోమవారం మండలం లో నిర్వహించిన 'డ్రంక్ అండ్ డ్రైవ్' ప్రత్యేక తనిఖీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ....మద్యం మత్తులో వాహనం నడపడం అనేది కేవలం ఒక తప్పు కాదు, అది కుటుంబాల భవిష్యత్తును చీకట్లో నెట్టే ప్రమాదకర చర్య అని పేర్కొన్నారు. ఒక్క క్షణం నిర్లక్ష్యం అనేక కుటుంబాలను రోడ్డున పడేసే ప్రమాదం ఉందన్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత పశ్చాత్తాపం పనికిరాదని, ముందుగానే జాగ్రత్త పడాలని సూచించారు.మద్యం సేవించిన వారు రోడ్లపైకి రావద్దని, ఇంటి వద్దే ఉండాలని



సూచిస్తూ, ఇకపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మరింత కఠినంగా నిర్వహిస్తామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు, వాహన యజమానులపైనా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. మైనర్ల చేతుల్లో వాహనం అంటే ప్రమాదానికి ఆహ్వానం పలకడమేనని అన్నారు.అలాగే యువత మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి విక్రయాలు, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారదాతల వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు.ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, అందరూ ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని ఎస్సై ఎల్లా గౌడ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తిరుమల్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, అంజన్న, కానిస్టేబుల్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## 'ఊషన్నపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ముందస్తుగా హోలీ సంబరాలు'

**- పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబాలు ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య**

**సూర్య కాల్వశ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో సోమవారం ముందస్తుగా పిల్లలు హోలీ సంబరాలు ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పిల్లలు రకరకాల రంగులను ఒంటిపై చల్లుకుంటూ, ముఖానికి పూసుకుంటూ ఆనందోత్సాహాల మధ్య హోలీ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ సంస్కృతీ, సంప్రదాయాలు మన దేశ వారసత్వ సంపదలని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పిల్లలు సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుకుంటూనే శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. పిల్లల ఆనందం, వారి మానసిక వికాసం కోసం ఇలాంటి వినూత్న కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని డబ్బులు పెట్టి కొనుక్కునే చదువు లు మానుకోవాలని,సకల సౌకర్యాలతో నాణ్యమైన ఉచిత విద్యనందించే సర్కారు బడి చదువులే మేలని, అందువల్ల పిల్లలందరినీ ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చదివించాలని ఆయన తల్లిదండ్రుల్ని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, ఉపాధ్యాయినులు మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, గోపిశెట్టి సుప్రియ, విద్యార్థినీ, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## భక్తులకు మజ్జిగ పంపిణీ

**సూర్య వెల్గటూర్**

మండలంలోని కిషన్రావుపేట శ్రీనాగపెల్లి లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో దర్శనానికి వచ్చిన భక్తులకు తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా సోమవారం మజ్జిగ,చేతి సంచులు(జూట్ హ్యాండ్ బ్యాగ్స్) పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఐటిడపరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తండ్రి దుద్దిల శ్రీపాదరావు జయంతి ని పురస్కరించుకుని మజ్జిగ, జూట్ బ్యాగ్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య మల్యాల**



మల్యాల మండలం రాంపూర్ పంప్ హౌస్ నుండి నీటి విడుదల చేసిన అధికారులు ఈ సందర్భంగా సందర్భంగా మల్యాల మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు రైతులు సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు అనంతరం పంప్హౌస్ వద్ద కుంకుమ జలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ముత్యం శంకర్ గౌడ్ వెల్మ లక్ష్మారెడ్డి సర్పంచులు దారం ఆదిరెడ్డి బల్మూరి పాపారావు గుర్రం విజయ్ జంగిల్ హనుమంతు గాదం కుమార్ నాయకులు ముత్యాల రామలింగారెడ్డి మ్యాక లక్ష్మణ్ కటకం వినయ్ కందరి ముత్యంరెడ్డి బక్కిశెట్టి శ్రీనివాస్ పొన్నం మల్లేష్ గౌడ్ నేరెళ్ల సతీష్ రెడ్డి ముప్పారపు సాగర్ తాళ్ల హరినాథ్ నక్క అనిల్ కిషన్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య రామడుగు**




రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (RSS) కరినగర్ రేకుర్తి అమృతేశ్వర శాఖ ఆధ్వర్యంలో మెడికవర్ శరత్ మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ వారి సహకారంతో అమృతేశ్వర మహాశివాలయం లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 150 మందికి పైగా ప్రజలు కంటి పరీక్ష, షుగర్ పరీక్ష, బీపీ, ఈసీజీ పరీక్ష చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నగర కార్యావాహ చామ మహేశ్వర్, నగర సేవా ప్రముఖ్ రామకృష్ణ, అంజన్ సాయి, అఖిలేశ్వర్, జాడి బాల్ రెడ్డి, సంకిటి శ్రీనివాస్ రెడ్డి,బారీ జితేందర్,లక్ష్మీకాంత రెడ్డి, సతీష్, ధనుష్, అనిల్ ఇతర స్వయంసేవకులు పాల్గొన్నారు.

## అంగ వైకల్యం చెందిన వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి

**సూర్య,రాయికల్**



తెలంగాణ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఎన్పిడిసియేల్ కంపెనీలో 1607 మంది అన్ మ్యానుడు కార్మికులు పనిచేసేవారు వారిలో కొందరు విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించగా మరికొందరు అంగవైకల్యానికి గురి అయ్యారు.వీరిని కంపెనీలో విలీనం చేయాలని కోరడం జరిగినదని,, అలాగే మరణించిన వారి కుటుంబానికి, అంగవైకల్యానికి గురైన ప్రతి కార్మికునికి తన కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2017 లో అన్ మన్నెడ్ కట్టర్ పని చేస్తున్న వారిని ఆర్టిజన్ గా గుర్తించడం జరిగినది కానీ లో ఆర్టిజన్ గా గుర్తించలేదని,ఎన్పీడీసీఎల్ లో కూడా కార్మికులను ఆర్టిజన్ గా గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఎస్ ఈ ఆఫీస్ ముందర భోజన విరమణ సమయంలో కార్యక్రమం చేపట్టి ఎస్ ఈ సుదర్శనం కు వినతి పత్రం ఇవ్వడం జరిగినదన్నారు.ఈ కార్యక్రమంలో కంపెనీ అధ్యక్షులు.జి. ఆంజనేయులు,జిల్లా అధ్యక్షులుఎఆంజనేయులు (బుల్లెట్), జిల్లా జనరల్ సెక్రెటరీ వెంకటరమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్ము రవీందర్ రెడ్డి, జగిత్యాల డివిజన్ అధ్యక్షులు.శేఖర్ రెడ్డి,జగిత్యాల జిల్లాలో పనిచేస్తున్న కార్మికులు పాల్గొన్నారు.

## వీర్నపల్లి డ్రైనేజీ కాలువల్లో పేరుకుపయిన గడ్డి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కాలువల్లో గడ్డి పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోంది .కాలువలు నిర్మించకపోవడంతో గడ్డి పెరిగి కాలువలు పూర్తిగా మూసుకుపోయిన పరిస్థితి నెలకొంది.ప్రజలు అనేకసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకో లేదని స్థానికులు ఆరోపిస్తున్నా రు.నిల్వ నీటితో,గడ్డితో దోమలు పెరిగి జ్వరా లు,వైరల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్గం గుండా వెళ్లే పిల్లలు,వృద్ధులు రోడ్లపై నిల్వ నీటిని దాటుతూ ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించి,ఉన్న కాలువలను శుభ్రపరిచి ప్రజలకు ఉపశమనం కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## హుజురాబాద్ విద్యార్థులకు కరాటే లో గోల్డ్ మెడల్స్

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల ములుగు జిల్లా మేడారం ఆడిటోరియం లో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో హుజురాబాద్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరచి 7 గోల్డ్ మెడల్స్ సాధించారని రాష్ట్ర కరాటే ఉపాధ్యక్షులు భూసారపు బాపురావు అన్నారు. ఈ పోటీలకు వివిధ జిల్లాల నుండి 600 మంది కరాటే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని, కటాస్ విభాగంలో గోల్డ్ మెడల్స్ సాధించారన్నారు.గోల్డ్ మెడల్ సాధించడం ద్వారా హుజురాబాద్ కు పేరు తెచ్చిన కరాటే విద్యార్థులను శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి , కాంగ్రెస్ ఇంచార్జి వి ప్రణవ్ బాబు, చైర్ పర్సన్ రోంటాల సుహాసిని లు అభినందించారు.

# జాతీయ స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



దేశంలోని ఓసి ల స్థితిగతులను అధ్యయనం చేసి అగ్రవర్ణాల్లోని పేదలను ఆదుకోవడానికి జాతీయ స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలనీ ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్నలు డిమాండ్ చేశారు.సోమవారం జగిత్యాల దేవిశ్రీ గార్డెన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓసిల్లో చాలా వరకు పేదలున్నారని, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని, గత 14 ఏళ్లుగా శాంతియుతంగా పోరాడుతున్నామని,కేంద్ర ప్రభుత్వం అలోచించి 10 శాతం ఈడబ్ల్యూఎస్ అగ్రవర్ణాలకోసం అమలు చేసిందన్నారు. రాష్ట్రంలో 21 శాతం ఓసిలున్నారని, మాకు రిజర్వేషన్ల ఫలాలు అందడం లేదన్నారు.ఓసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో గత నెల 23న న్యూఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన మహా ధర్నా విజయవంతం అయిందని దీంతో కేంద్రంపై ఒత్తిడి పెంచామని కిషన్ రెడ్డి, రాజన్న లు వివరించారు.ఆనాడు 10 ఏళ్ల కోసం అమలు చేసిన రిజర్వేషన్లు 75 ఏళ్ళు దాటినా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు స్వార్థ రాజకీయాల కోసం పెంచుతు వస్తున్నాయని, దీంతో ఓసి లకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయరంగాన్ని ఉపాధిహామీ పథకానికి అనుసంధానం చేయాలనీ, ప్రభుత్వాలు ఈ దిశలో ఆలోచించాలన్నారు.ఈడబ్ల్యూఎస్ సరిఫికెట్ ఆదాయ పరిమితి 10 లక్షలకు పెంచుతూ ఐదేళ్ళ కాలపరిమితితో కూడిన సర్టిఫికెట్లు జారీ చేయాలన్నారు.రైతులకు ప్రమాద భీమా వయస్సును 70 ఏళ్లకు పెంచి ఇన్సూరెన్స్ వర్తించేలా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని వారు సూచించారు.ఓసి వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇందుకు ఓసి వర్గాల్లోని యువత,మహిళలు రైతులు, ఉద్యోగులు ముందుకు రావాలని కిషన్ రెడ్డి, రాజన్నలు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జగిత్యాల రెడ్డి జన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కోప్పెర వెంకట్ రెడ్డి, ఓసీ నేతలు పుల్లూరి సత్యనారాయణ, దేవరశెట్టి జనార్దన్, బండారి చంద్రశేఖర్, సిరిసిల్ల వేణుగోపాల్ పాల్గొన్నారు.

## చీఫ్ మినిస్టర్ కప్ ఖో ఖో పోటీలలో రాష్ట్ర స్థాయిలో రాణించిన విద్యార్థులకు సన్మానం

**సూర్య మెట్‌పల్లి రూరల్**



వెల్లుల్ల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను గత నెల 23 నాడు నల్గొండలో జరిగిన చీఫ్ మినిస్టర్ కప్ రాష్ట్ర స్థాయి "ఖో ఖో "పోటీలలో జగిత్యాల జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ముగ్గురు నవీన్, అభిలాష్ మరియు మిథున్ రాజ్‌లను సోమవారం గ్రామ సర్పంచ్ గూడూరు తిరుపతి, ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,కార్యనిర్వాహనాధికారి నారాయణ, గ్రామ పాలనాధికారి నాగరాణి, వార్డ్ సభ్యులు కుమార్, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఖో ఖో పోటీలలో తృతీయ స్థానం సాధించిన మన జిల్లా జగిత్యాల జట్టులో ముగ్గురు విద్యార్థులు మన పాఠశాల నుండి పోటీలో గెలుపొందడం మన వెల్లుల్ల గ్రామానికే గర్వకారణమని అన్నారు. భవిష్యత్‌లో జాతీయ స్థాయిలో కూడా రాణించాలని, క్రీడాకారులకు అన్ని విధాల సహకరిస్తామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తృతీయ స్థానం సాధించిన జట్టు కాంస్య పతకం, ప్రశంస పత్రం తో పాటు జట్టు సభ్యులందరికి కలిపి 50000/- నగదు బహుమతి అందుకున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు,గ్రామసులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వేణు గోపాల స్వామి జాతర

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని చింతలూరు గ్రామంలో శ్రీ వేణు గోపాల స్వామి దేవాలయం ద్విదశాబ్ది వార్షికోత్సవం పురస్కరించుకుని జాతర వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణు గోపాల స్వామి కళ్యాణం మహోత్సవాన్ని కన్నుల పండుగగా జరిగింది.వేద పండితుల మంత్రాలు సాక్షిగా భక్తులు సందోహం నడుమ గోవిందా గోవిందా హరి అనే నామస్మరణ తో ప్రాంగణం మరుమోగగా దేవి దేవతలు భువికి దిగి వచ్చే సాక్షాత్కరించినట్లు కన్నుల విందుగా దేవి దేవేరుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది.భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మక్కల సాయికుమార్, గ్రామ సర్పంచ్ బానోత్ వనిత,ఉప సర్పంచ్ అల్లేపు నర్సయ్య,నాయకులు బానోత్ రమేష్,మెహన్ రావు,ఓరుగంటి వేంకటేశ్వర రావు,అల్లలఅంజిత్ మాజీ సర్పంచ్ అనుపురంశ్రీనివాస్,అర్చకులు చేరుకు మహేశ్వర శర్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నైతిక విలువలు, అంకితభావం కలిగిన ప్రజానాయకుడు శ్రీపాదరావు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు నైతిక విలువలు, ప్రజల పట్ల అంకితభావం కలిగిన ప్రజానాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శ్రీపాద రావు జయంతిని జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీపాద రావు చిత్రపటానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, పోలీస్ అదికారులు పూలమాలవేసి నివాళులర్పించారు. నైతిక విలువలు, ప్రజల పట్ల అంకితభావం కలిగిన ప్రజానాయకుడిగా ఆయన గుర్తింపుపొందారని ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్‌గా వ్యవహరించిన ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ బి డిఎస్పి వెంకటరమణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్‌లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఇన్స్పెక్టర్‌లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్,రవీందర్,శ్రీధర్, పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ అష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో రథోత్సవం ఘనంగా నిర్వహణ

**సూర్య కోరుట్ల**



పట్టణం ఆదర్శనగర్ లో వెలసియున్న శ్రీ అష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ సప్తమ దశ వార్షికోత్సవ పంచాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యుల వైదిక నిర్వహణలో నిత్యారాధన, నిత్యపాసన, నిత్యహోమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు.సాయంత్రం రథోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక హోమం నిర్వహించారు. ఈ హోమంలో 32వ వార్డు మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ మనీ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవం ఆలయ ప్రాంగణం నుండి ప్రారంభమై నంది చౌరస్తా వరకు మహిళల కోలాటాల నడుమ వైభవంగా సాగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు, రమణాచార్యులు, వరుణ్ వాసుదేవాచార్యులు, నచికేతనాచార్యులు, ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీపెరంబదూరి శ్రీనివాస్, ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్, సుభద్ర దంపతులు, బూరుగు తిరుమల్ గౌడ్, గాయత్రి దంపతులు, ఎలిశెట్టి భూమారెడ్డి, ముత్యాల గంగాధర్, ఇల్లెందుల వెంకటరాములు, పడాల వెంకటేశ్వరరావు, కోటగిరి మహేష్, చిలుక గంగాధర్, భూమయ్య, సతీష్ రమణతో పాటు మహిళలు, భక్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం ముగింపు సమావేశం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విద్యార్థిని విద్యార్థులుసంగెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ నిర్వహించిన శీతాకాల ప్రత్యేక శిబిరం విజయవంతంగా ముగిసింది.ఉదయం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో సాంఘిక దురాచారాల నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ముగింపు సమావేశానికి ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వి. ముత్యం రెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన ఎన్ఎస్ఎస్ 7 రోజుల కార్యక్రమాలపై విస్తృత ఉపన్యాసం ఇచ్చి, విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా భావం పెంపొందించడంలో ఎన్ఎస్ఎస్ పాత్రను వివరించారు. గ్రామ సర్పంచ్ చీటీ స్వరూప వెంకట్రావు గ్రామ అభివృద్ధి, యువతలో సామాజిక చైతన్యం పెంపొందించడంపై ప్రత్యేకంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుధావేణి మహేష్, గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, ఉపన్యాసకులు, ఆఫీసు సిబ్బంది, విద్యార్థి విద్యార్థునులను, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## గ్రీవెన్స్ డే ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**– బాధితులకు సత్వర న్యాయం జరగాలని ఆదేశం**

**సూర్య జగిత్యాల**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొన్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా ప్రజలకు హోలీ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రంగుల పండుగ హోలీ సమాజంలో ఐక్యత, స్నేహభావం సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప పండుగ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో, శాంతి వాతావరణంలో పండుగను జరుపుకోవాలని, ప్రతిఒక్కరి జీవితం రంగుల హరివిల్లు కావాలని ఆకాంక్షించారు.హోలీ వేడుకలను నిర్వహించేటప్పుడు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హానికర రసాయన రంగులను ఉపయోగించకుండా సహజ రంగులతో పండుగను జరుపుకోవాలని తెలిపారు.ఈ హోలీ పండగను జరుపుకునేటప్పుడు చిన్న పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నీటి వృథాను నివారిస్తూ, పర్యావరణాన్ని కాపాడే విధంగా పండుగను నిర్వహించాలని కోరారు. ఇతరులకు ఇబ్బంది కలుగకుండా ప్రజలు పరస్పరం గౌరవభావంతో మెలగాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో ఉండేవిధంగా హోలీ పండుగను ఆనందంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## విద్యార్థుల సలహాలకు ఆర్టీసీ అధికారుల వందనాలు

**సూర్య జగిత్యాల**

రోడ్డు భద్రత అంశాలపై ఉత్తమ సలహాలు అందించిన విద్యార్థులను ఆర్టీసీ అధికారులు మెమొంటోలు అందించి సన్మానించారు. గత నెలలో నిర్వహించిన రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థిని, విద్యార్థులచే రోడ్డు భద్రతపై పరీక్ష నిర్వహించడం జరిగినది. పరీక్షల్లో మంచి సలహాలు అందించిన ముగ్గురు విద్యార్థులకు డిపో మేనేజర్ కల్పన మెమొంటోలు అందజేయడం జరిగినది. కార్యక్రమంలో డిపో మేనేజర్ కల్పన, స్టేషన్ మేనేజర్ బి రవీందర్ రావు, ఎస్ డి ఐ ఎస్ జె రెడ్డి, విద్యాలయం ప్రధానాచార్యులు రాజేందర్ పాల్గొన్నారు.



# అవినీతికి అడ్డుకట్ట వేసి పారదర్శక పరిపాలనకు శ్రీకారం

## - ఇప్పటిదాకా ఒక లెక్క... ఇకపై మరో లెక్క"

## - టౌన్ ప్లానింగ్ విభాగానికి బండి సంజయ్ కఠిన హెచ్చరిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అవినీతికి అడ్డుకట్ట వేసి పారదర్శక పరిపాలనకు శ్రీకారం చుట్టాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావులతో కలిసి టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎంపీ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, "ఇళ్ల నిర్మాణ అనుమతుల కోసం డబ్బులు అడగొద్దు. బ్రోకర్లు, ఏజెన్సీల ద్వారా లంచాలు తీసుకుంటే ఉపేక్షించేది లేదు. తప్పు చేస్తే భగవంతుడు కూడా కాపాడలేడు" అని హెచ్చరించారు. నిజాయితీగా పనిచేసే అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు ఉండవని,



అలాంటి వారిని కంటికి రెప్పలా కాపాడుతామని హామీ ఇచ్చారు. టౌన్ ప్లానింగ్ అంటేనే అవినీతి అనే భావన ప్రజల్లో మారాలని, ఇంటి పర్మిషన్లు సులభంగా లభించేలా వ్యవస్థను మార్చాలని సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి ప్రజలకు నిబంధనలపై స్పష్టత ఇవ్వాలని ఆదేశించారు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా జరుగుతున్న నిర్మాణాలకు తక్షణమే నోటీసులు జారీ చేసి అవసరమైతే కూల్చివేయాలని సూచించారు. మూడు రోజుల్లోగా కార్పొరేటర్లు, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించాలని తెలిపారు. కరీంనగర్‌లో నెలరోజుల్లో స్పష్టమైన మార్పు కనిపించాలనీ, రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచేలా టౌన్ ప్లానింగ్ విభాగం పనిచేయాలని బండి సంజయ్ ఆకాంక్షించారు. ఐకానిక్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు సమర్పిస్తే నిధుల సమీకరణకు సహకరిస్తానని కూడా వెల్లడించారు.

# దుద్దిళ్ళ శ్రీపాదరావు సేవలు మరువలేనివి

## - ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు సేవలు మరువలేనివని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు. సోమవారం జీఎం కార్యాలయం నందు నిర్వహిం చిన దుద్దిళ్ళ శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జీఎం సుంకర మధుసూదన్ మాట్లాడుతూ దుద్దిళ్ళ శ్రీపాదరావు మంథని నియోజకవర్గ శాసనసభ్యులుగా ఆ ప్రాంత అభివృద్ధి తో పాటు, అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని అన్నారు. అంతే కాకుండా వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పని చేసినప్పుడు స్వపక్షం, విపక్షం అనే తేడా లేకుండా అన్ని పార్టీలకు అవకాశం కల్పించి అందరి మన్ననలు పొందారని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం వారు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని మంచి బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం నాయకులు యం. రామచంద్ర రెడ్డి, బెల్లం శ్రీనివాస్, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటు జీఎం యం.రామ్మోహన్, ఏరియా ఇంజనీర్ సుధాకర్ రెడ్డి, విభాగాధిపతులు బి.టి.మురళీ కృష్ణ, రాజారెడ్డి, జనార్ధనరెడ్డి, రాజేంద్ర కుమార్, బి.వి.సత్య నారాయణ, షబ్బీరుద్దీన్, సునీల్ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ఆర్జీ-2 డివిజన్ లో జరిగిన కార్యక్రమంలో అఫిషియేట్ జీఎం మాలోత్ రాముడు, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవిందర్, కార్యాలయ అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు. ఆర్జీ-1 డివిజన్ లో జరిగిన కార్యక్రమంలో ఎస్వోటు జీఎం చంద్రశేఖర్, ఏఐటీయుసి జీఎం కార్యాలయం ఫిట్ సెక్రటరీ ఈ.రాజు, సిఐఎంఏఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్, ఫైనాన్స్ డిజిఎం ధనలక్ష్మి బాయి, సీనియర్ పీవో హన్మంత రావు, అధికారులు పాల్గొన్నారు. మందమర్రి డివిజన్ లో జరిగిన కార్యక్రమంలో జీఎం నలజాల రాధాకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. భూపాలపల్లి డివిజన్ లో జరిగిన కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ఉరుములు, మెరుపుల నుంచి విద్యుత్ వ్యవస్థ రక్షణకు లైట్నింగ్ అరెస్టర్లు

**సూర్య కరీంనగర్ టౌన్**



వర్షాకాలం దృష్ట్యా మెరుపు, పిడుగుల వల్ల విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్లకు నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు కరీంనగర్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ వి. గంగాధర్ తెలిపారు. కీలక ప్రాంతాల్లో ఇప్పటివరకు 133 లైట్నింగ్ అరెస్టర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. లైట్నింగ్ అరెస్టర్లు అధిక వోల్టేజ్‌ను భూమిలోకి మళ్లించి విద్యుత్ పరికరాలను రక్షిస్తాయని, దీంతో సరఫరాలో అంతరాయాలు తగ్గుతాయని చెప్పారు. వినియోగదారులు కూడా వర్షాకాలంలో సర్జ్ ప్రొటెక్టర్లు ఉపయోగించడం, మెరుపు సమయంలో విద్యుత్ పరికరాలను తాకకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

# 'ఖని' లో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

**సూర్య-గోదావరిఖని:**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ అసెంబ్లీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఆయనకు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవలో నిబద్ధత, నైతిక విలువలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. శాసనసభ వ్యవహారాలలో నిష్పక్షపాతంగా వ్యవహరించి సభ గౌరవాన్ని కాపాడటంలో ఆయన చూపిన కట్టుబాటు చిరస్మరణీయం అని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన నిలిచిపోయారని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు సోమవారం శ్రీపాద రావు జయంతి ని పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, నగరపాలక సంస్థ ఎస్ఈ గురువీర, ఈఈ రామన్, డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు గోదావరిఖని బస్ స్టాండ్ ఎదుటగల శ్రీపాద రావు విగ్రహానికి నగర మేయర్ మహంకాళి స్వామి పూల మాల వేసి నివాళి ఘటించారు.

# పశు వైద్య సిబ్బంది నియమించాలని ప్రజావాణిలో సంబంధిత అధికారులకు వినతిపత్రం

**సూర్య, చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక పశు వైద్యశాలలో పశువైద్యాధికారి, కాంపౌండర్, అలాగే అటెండర్ లేక ఇబ్బందులకు గురవుతున్నారని పశువుల వైద్య కొరకు ప్రైవేట్ వాళ్లను సంప్రదించవలసి వస్తుందని వెంటనే సిబ్బందిని కేటాయించాలని సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజావాణిలో సంబంధిత అధికారులకు చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో రైతు సంక్షేమ చందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు మరి రాజు రైతు సంఘం నాయకులు లక్కర్సు మహేష్ మరి రాములు దుద్యాల లచ్చిరెడ్డి కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే గ్రామంలోని 450 ట్యాంక్ నుండి నీటి పారుదల సౌకర్యము కొరకు ఏర్పాటు చేసిన కాలువ పనులు అసంపూర్తిగా ఉండడంతో దాదాపు 50 మంది రైతులకు సంబంధించిన పంట పొలాలకు నీరు అందక ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఆ కాలువ పనులను పూర్తి చేసి రైతులకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు విరవత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. గతంలో వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస కు ఇట్టి సమస్యలపై అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన లాభం లేకపోయిందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యలను పరిష్కరించుటకు కృషిచేసి రైతుల రైతులకు న్యాయం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు రైతు సంక్షేమ సంఘము అధ్యక్షులు చిలుక పెంటయ్య తెలిపారు.



# అధికారులు పట్టించుకోకపోతే ఈ వారంలో నాచావే శరణ్యం

## - కరీంనగర్ కలెక్టరేట్ ముందు ఆవేదన వ్యక్తం చేసిన నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్

**సూర్య కొత్తపల్లి, కరీంనగర్ రూరల్**





కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద మధ్యతరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ తనను ప్రభుత్వం అధికారులు పట్టించుకోవడం లేదు అని కన్నీరు మున్నీరు అయ్యాడు తన కుటుంబం ఇప్పుడు దిక్కుతోచని స్థితిలో జీవనం కొనసాగుతుంది అని ఇది అందరికీ తెలిసిన విషయమే వారి తల్లిదండ్రులు వృద్ధులు పనిచేయని స్థితిలో ఉన్నారు రెక్కడితే దొక్కాడని ఇతని కుటుంబ పరిస్థితి 2016 నుండి ఇప్పటివరకు అనేక రకాల సేవా కార్యక్రమాలు కాళ్లు లేని వాళ్లకు చేతులు లేని వాళ్లకు కుంటి వాళ్లకు గుడ్డి వాళ్లకు మూగ వాళ్లకు చేసిన గాని ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదు తెలంగాణ ఉద్యమంలో వంట వార్పులు సకలజన సమ్మెలు నిరాహార దీక్షలు రాస్తారోకోలు అరెస్టు జైలు పాలు అయ్యాడు అయినా మా కుటుంబం బాగుపడుతుంది మా బతుకులు మారుతున్నాయి అని అనుకున్నాడు ఇప్పుడు కుటుంబం రోడ్డు అయింది ఇతడు డిగ్రీ ఐటిఐ వరకు చదువుకున్నాడు ఇప్పటికీ కలెక్టర్ లు మంత్రులు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర దాక పోయిన పోలీసులు నూకిపారేసి జారిపడి కాలుకు తీవ్ర గాయం అయింది అని కన్నీరు మున్నీరయ్యాడు అయినా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు ఈరోజు కరీంనగర్ కలెక్టరేట్ ముందు తన గోడు వెళ్ళు దీస్తూ తన ఆవేదాన్ని వ్యక్తం చేస్తున్నాడు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అధికారులు స్పందించి తనకు వేములవాడ రాజన్న దేవస్థానం లో తదితర డిపాట్మెంట్ లో అయినా ఉద్యోగ అవకాశం కల్పించకపోతే తన చావే శరణ్యం అని కన్నీరు మున్నీరు అయ్యాడు.

# ఇరాన్ లో ఉన్న భారతీయులు అధైర్యపడవద్దు

## - యోగక్షేమాల సమాచారం కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తాం

## - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి:**



ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా చేస్తున్న దాడుల నేపథ్యంలో ఇరాన్ లో ఉన్న భారతీయులు అధైర్య పడవద్దని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా నుండి ఉపాధి కోసం పలువురు ఇరాన్ దేశానికి వలస వెళ్లారని ప్రస్తుతం ఇరాన్ పరిస్థితిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు గమనిస్తుందని మంత్రి తెలిపారు. ఇరాన్‌లో ఉన్న భారతీయుల యోగక్షేమాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినట్లు మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు రాష్ట్ర అధికారులు సమాచారం సేకరిస్తున్నారని మంత్రి తెలిపారు. ఇరాన్ లో ఉన్న జగిత్యాల జిల్లావాసులు సైతం వారి యోగక్షేమాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి, కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వాలని మంత్రి పిలుపునిచ్చారు. ఇరాన్ లో ఉన్న భారతీయులు ఎవరు ఆందోళన చెందవద్దని మంత్రి ధైర్యం చెప్పారు. వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనపట్ల దినేష్, కౌన్సిలర్ వేణుగోపాల్, నాయకులు, సయ్యద్ యూనస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు కౌన్సిలర్ నెల్లుట్ల నరేష్ ఇఫ్తార్

**సూర్య సిరిసిల్ల టౌన్**



పవిత్ర రంజాన్ మాసాలు పురస్కరించుకొని ముస్లిం సోదరులకు మున్సిపల్ 26వ వార్డు కౌన్సిలర్ నెల్లుట్ల నరేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. హిందూ ముస్లింలు అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉండాలనే ఉద్దేశంతో ఇటీవలే 26వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన నెల్లుట్ల నరేష్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చీటీ నరసింగ రావు,జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి,మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్,కౌన్సిలర్ సభ్యులు బుర్ర నారాయణ,మాజీ వైస్ చైర్మన్ మంచి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారిని స్వదేశానికి రప్పించండి.

**- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండికి పిఆర్టీయు వినతి.**

**సూర్య రామడుగు**

సందర్శన నిమిత్తము గల్ఫ్ దేశాలకు వెళ్లి ప్రస్తుతము ఆయా దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా భారత ప్రభుత్వము విమాన సర్వీసులు రద్దు చేయడంతో దుబాయ్ లో చిక్కుకుపోయిన కరీంనగర్ జిల్లాకు చెందిన ముగ్గురు ప్రభుత్వ ఉపాధ్యాయులను ఇతర ఉద్యోగులని సాధారణ ప్రజలను తిరిగి స్వదేశానికి రప్పించడానికి ప్రత్యేక విమానంను ఏర్పాటు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వము దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి చొరవ



చూపాల్సిందిగా పిఆర్టీయు తెలంగాణ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనె శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతి రెడ్డి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి వినతి పత్రం అందించారు. 2010 సంవత్సరం కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపు లభించేలా కృషి చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు కూడా ఓటు హక్కు లభించేలా పార్లమెంటులో ప్రజా ప్రాతినిధ్య చట్టం -1950 సెక్షన్ 27 (3)(ఎ) సవరణకు కు కృషి చేయాలని ప్రాతినిధ్యం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు తెలంగాణ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చొల్లేటి శ్రీనివాస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నరకుల్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావుకు ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు 91వ జయంతి వేడుకలను సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు.సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం ఒకరినొకరు స్వీట్లు తినిపించుకొని శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో స్పీకర్ గా ఎనలేని సేవలు అందించిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. స్వపక్షాన్ని ప్రతిపక్షాన్ని రెండు కళ్ళతో చూస్తూ సమన్యాయం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. శ్రీపాదరావు అడుగుజాడల్లో ఆయన కుమారుడు శ్రీధర్ బాబు పయనిస్తున్నాడని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐటీ శాఖ మంత్రిగా ఎన్నో పరిశ్రమల్ని తీసుకువచ్చి యువతకు ఉపాధి కల్పిస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జియో నెట్వర్క్ సేవలకు తీవ్ర అంతరాయం.

**సూర్య సారంగాపూర్**

రిలయన్స్ జియో నెట్వర్క్ సేవలలో తీవ్ర అంతరాయం కలుగుతుంది. సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి, పెంబట్ల ,కోనాపూర్ గ్రామాల్లో ఆదివారం రాత్రి 9 గంటల నుండి సుమారు మూడు గంటల పాటు జియో నెట్వర్క్ సేవలను తీవ్ర అంతరాయం ఏర్పడటంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. టి20 వరల్డ్ కప్ ఇండియా వెస్టిండీస్ జట్ల మధ్య సూపర్ 8 పోరు లో భాగంగా ఇండియా బ్యాటింగ్ చేసే సమయం లో జియో నెట్వర్క్ పూర్తిగా పోవడంతో వీక్షకులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.రోజులో ఏదో ఒక సమయంలో జియో నెట్వర్క్ కు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వినియోగ దారులకు అంతరాయం కలగకుండా జియో నెట్వర్క్ సేవలను సక్రమంగా అందించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తు న్నారు. నెట్వర్క్ సేవల అంతరాయం వలన అత్యవసరంగా మాట్లాడటానికి సైతం ఫోన్ పనిచేయకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## జిల్లా నూతన కలెక్టర్ చిత్రా మిశ్రాను కలిసిన సామాజిక కార్యకర్త శ్రీనివాస్

**సూర్య వీణవంక**



కరీంనగర్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రా (ఐఏఎస్)ని సామాజిక కార్యకర్త దేవునూరి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ కు పుష్పగుచ్ఛానికి బదులు ఒక పూల మొక్కను అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. జిల్లా అభివృద్ధిలోనూ, ప్రజా సమస్యల పరిష్కారంలోనూ నూతన కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని ఈ సందర్భంగా వారు కోరారు. పర్యావరణ హితంగా పూల మొక్కతో స్వాగతం పలకడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు హెలీ వేడుకలు

**సూర్య వెల్గటూర్**



మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో హోలీ వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ వసంత ఋతువులో వచ్చే మార్పుల వల్ల పిల్లలకి వైరల్ ఫీవర్, జలుబు లాంటి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున పసుపు, కుంకుమ, మోతుకు పువ్వుతో తయారుచేసిన సహజ రంగులతో హోలీ ఆడడం వల్ల పిల్లలకి ఆయుర్వేదిక వైద్యం లాగా ఉపయోగపడుతుందని తెలిపారు. కాలక్రమేణ సమాజంలో వస్తున్న మార్పుల వల్ల ప్రతి పండుగ రూపు రేఖలు మారి పోయి కృత్రిమ రంగులు వాడడం వల్ల నీరు, భూమి అన్ని కలుషితం అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, రాజేష్, సమత, వనజ, ఆండాళ్, రజిత, సంధ్య, మల్లీశ్వరి, రజిత, అంజలి, మంజు భార్గవి, అనూష, సాహితి, శిరీష, కార్తిక, స్వప్న, సువర్ణ, శిరీష, మానస, అనిత, కీర్తి విద్యార్థిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ పాఠశాలలో బూగీ బూగీ డాన్స్ షో

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని పత్తిపాక వీధిలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో బూగీ బూగీ డాన్స్ ప్రోగ్రాంను నిర్వహించారు.విద్యార్థుల నృత్యాలు ఆహుతులను అలరించాయి.పత్తిపాక వీధి సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో బూగీ బూగీ డాన్స్ షో నిర్వహించారు. ఉత్సాహభరిత వాతావరణంలో డాన్స్ కార్యక్రమాలు జరిగాయి. ఉదయం 10 గంటల నుండి మొదలుకొని సాయంత్రం నాలుగు గంటల వరకు సాగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ నాగుల సంతోష్ హాజరై విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ఉదయం ప్రైమరీ విభాగం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.స్వాగత నృత్యంతో పాటు వివిధ థీమ్స్ పై చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి.ఒలింపియాడ్ టాపర్లకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు.అనంతరం హై స్కూల్ విద్యార్థుల క్లాసికల్,వెస్టర్న్,గ్రూప్ డాన్సులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యార్థుల సమన్వయం, వేషధారణలు,సంగీతానికి అనుగుణంగా చేసిన నృత్యాలు అందరినీ మంత్ర ముగ్ధులను చేశాయి.

## మున్సిపల్ చైర్మన్‌కు ఘనంగా సన్మానం

**సూర్య సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నుకోబడిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు తనయుడు బిరుదు రాధాకృష్ణ ఎన్నికగాక సోమవారం కాంగ్రెస్ నాయకులు బిరుదు రాధకృష్ణ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే విజ్జన్న ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి పట్టణ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి తన వంతు సాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాదాసు రవి, ఎండీ రఫీక్, గజబింకార్ శ్రీనివాస్, పొన్నం చంద్రయ్య తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ నూతన పాలక వర్గం పదవి బాధ్యతలు స్వీకరణ

**సూర్య,రాయికల్**



రాయికల్ మున్సిపల్ నూతన పాలకవర్గం సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. రాయికల్ మున్సిపల్ రెండవ చైర్మన్గా కటకం రవీందర్, వైస్ చైర్మన్ గా తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి తో పాటు 10 మంది కౌన్సిలర్లు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇట్టి కార్యక్రమానికి కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ,జగిత్యాల తాజా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్ ఖట్గం రవీందర్ మాట్లాడుతూ రాయికల్ పట్టణ అభివృద్ధికి నిస్వార్థ సేవతో పని చేస్తానని పట్టణంలో నెలకొన్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపెడతానని అన్నారు అలాగే రాయికల్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నటువంటి పారిశుధ్య కార్మికులకు తమ సొంత ఖర్చులతో ప్రమాద బీమా సౌకర్యంతో పాటు వారి ఆరోగ్య సమస్యల పరిష్కారం నిధులు వెచ్చిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు,తాసిల్దార్ నాగార్జున,ఎంపీడీవో చిరంజీవి, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు తోపారం ప్రశాంతి,భూక్య రాకేష్ నాయక్, కూనరపు మానస,వేముల మౌనిక, ఎలిగేటి లతిక, పల్లికొండ గంగాధర్, మచ్చ గంగా లక్ష్మి,పుర శ్రీధర్, కల్లెడ చిన్న ధర్మపురి,విద్యుత్ శాఖ ఏఈ నవీన్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో ప్రైవేట్ డ్రైవర్ మృతి...

**- కుటుంబానికి రూ.75,700/- ఆర్థిక సహాయం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ--3 ఎస్ అండ్ పిసి విభాగంలో గత 20 సంవత్సరాలుగా ప్రైవేటు డ్రైవర్గా విధులు నిర్వహించిన పన్నూరు గ్రామానికి చెందిన నల్ల సంతోష్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల సెక్యూరిటీ అధికారులు, ఎస్ అండ్ పిసి సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లు, సహచర ఉద్యోగులు, సంతాపం వ్యక్తం చేశారు. మరణించిన సంతోష్ కుమార్ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఆర్జీ--3 సెక్యూరిటీ సిబ్బంది, సూపర్వైజర్లు, ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది కలిసి విరాళాలు సేకరించారు. మొత్తం రూ.75,700/- లను ఆర్జీ--3 ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్ ఆధ్వర్యంలో తోటి సిబ్బందితో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. సహచరుడి కుటుంబానికి అండగా నిలిచిన సిబ్బందిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి టైక్వాండో ఛాంపియన్షిప్ కు 18 మంది కేపీఎస్ విద్యార్థుల ఎంపిక

**సూర్య కోరుట్ల**

పబ్లిక్ స్కూల్ కు చెందిన 18 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి టైక్వాండో ఛాంపియన్షిప్ కు ఎంపిక కావడం కోరుట్ల పబ్లిక్ స్కూల్ కే గర్వకారణమని ఆ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ అన్నారు. ఈ నెల 1న జిల్లా కేంద్రమైన జగిత్యాల లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో కోరుట్ల పబ్లిక్ స్కూల్ కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి అత్యధిక పతకాలు సాధించగా ఇందులో 11 బంగారు, 7 వెండి, 14 కాస్య పథకాలు సాధించారు. కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం సాధనతోనే ద్వారా ఈ విజయాన్ని సాధించారని, ప్రతి మ్యాచ్ లో పోరాడి తమ ప్రతిభను చూపించారని వారి కృషి నిబద్ధత భవిష్యత్తులో మరిన్ని విజయాలు అదిరోహిస్తారన్నారనే ఆశాభావాన్ని కోరుట్ల స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ వ్యక్తం చేశారు. తైక్వాండో కోచ్ రమేష్ శ్రమ ఫలితమే బంగారు, వెండి పతకాలు సాధ్యమయ్యాయని వెంకటేష్ అన్నారు.విద్యార్థుల నిరంతరం ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, సహకరించిన ఉపాధ్యాయులకు, పాఠశాల యాజమాన్యం కృషి వల్లే ఇది సాధ్యమైందని వెల్లడించారు.



# ఉన్నత లక్ష్యాలు పెట్టుకున్నపుడే క్రీడాకారులు రాణిస్తారు

**- క్రీడల్లో రాణించాలంటే అత్యుత్తమ ప్రదర్శనే మార్గం - ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉన్నత లక్ష్యాలు పెట్టుకున్నపుడే క్రీడాకారులు రాణిస్తారని, గెలవగానే ఉప్పొంగి పోవద్దని, ఉన్నత స్థాయిలో రాణించాలంటే అత్యుత్తమ ప్రదర్శనలు చేయాలని సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఏరియా జిఎం సుంకర మధుసూదన్ అన్నారు. బి-జోన్ క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిఎం సుంకర మధుసూదన్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చక్కగా ఆటలు ఆడుకోవాలన్నారు. ఆటలు ఆడిన వారే విద్యలోను ఉన్నతంగా రాణిస్తారన్నారు. ఇక్కడ గెలవగానే సరిపోదని, పెద్ద, పెద్ద టోర్నమెంట్లలోను పాల్గొని గెలువాలని సూచించారు. సింగరేణి సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. గెలుపొందిన జట్లకు జిఎం సుంకర మధుసూదన్ తో పాటు రామగుండం డాక్టర్స్ అసోసియేషన్ డాక్టర్లు దుర్గాప్రసాద్, సత్యంబాబు, ఆర్జీ-3 సెక్యూరిటీ అధికారి షబ్బీర్ బహుమతులు అందజేశారు. టోర్నమెంట్ విజేతగా మంథని జేఎన్టీయూ, రన్నరప్ కిట్స్, హుజురాబాద్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ వేణు యాదవ్, ఉత్తమ బ్యాట్స్మెన్ సిరియాల అరవింద్, ఉత్తమ బౌలర్ అద్నాన్, మ్యాన్ ఆఫ్ ది ఫైనల్ హర్ష లు గెలుచుకున్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పిడి జి.సునీల్ కుమార్, ఎంపైర్లు రవి, నిఖిల్, సత్య, ఫణీంద్ర, క్రీడాకారులు పాల్గొన్నారు.

**-జోన్ క్రికెట్ విజేత మంథని జేఎన్టీయూ:-**

గత ఐదు రోజులుగా మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న బి-జోన్ క్రికెట్ పోటీల్లో జట్టు విజేతగా నిలిచింది. సోమవారం ఉదయం కొత్తగూడెం కి చెందిన అబ్దుల్ కలాం జట్టును హుజురాబాద్ కిట్స్ జట్టు 8 వికెట్లతో ఓడించింది. సృజన్ 64 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కించుకున్నారు. మరో సెమీఫైనల్ లో మంథని జేఎన్టీయూ జట్టు కొండగట్టు జేఎన్టీయూ జట్టుపై 29 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్స్ కు చేరుకున్నాయి. మంథని జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 195 పరుగులు చేసింది. అరవింద్ 93 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకున్నారు. సాయంత్రం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో మంథని జేఎన్టీయూ జట్టు 54 పరుగుల తేడాతో కిట్స్ పై నెగ్గింది. మొదట బ్యాటింగ్ చేసిన మంథని జట్టు 134 పరుగులు చేసింది. హర్ష 36, సురేష్ 34 పరుగులు చేయగా సురేష్ 3, అద్నాన్, సాయి నరేష్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం కిట్స్ కేవలం 79 పరుగులకు కుప్పకూలింది. యశ్వంత్ రెడ్డి ఒక్కడే 33 పరుగులు చేయగా వేణు 3, హర్ష 2 వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ఫైనల్ ఆల్ రౌండర్ హర్ష దక్కించుకున్నారు.

## ఫిబ్రవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన జి.ఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఫిబ్రవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. జీఎం సుంకర మధుసూదన్ మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 5.90 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 4.28 లక్షల టన్నులు అనగా 73 శాతం బొగ్గు ఉత్పత్తి, రవాణాతో పాటు, కంపెనీ డిపార్ట్మెంట్ షావల్స్ కు నిర్దేశించిన 12.00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 13.19 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 110 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అలాగే ఆఫ్ లోడింగ్ కు నిర్దేశించిన 24 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 12.52 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి వెలికి తీసి 52 శాతం సాధించిందని, అదేవిధంగా 5.29 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు.తదుపరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ జనవరి నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 3.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.14 లక్షల టన్నులు అనగా 38 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.90 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3.14 లక్షల టన్నులు అనగా 108 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు.వేసవి కాలం తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను తూచా తప్పక పాటించాలి, ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొద్ది రోజులు మాత్రమే ఉన్నాయని, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

## వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన తొగరు శ్రీనివాస్- స్వరూప కూతురు హేమలత- శివకుమార్ వివాహ రిసెప్షన్ సెంటినరీ కాలనీ కమ్యూనిటీ హాల్ లో జరగగా సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## రాహుల్ గాంధీతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు

**సూర్య-గోదావరిఖని:**




అనంతగిరి హరిత రిసార్ట్‌లో జరుగుతున్న తెలంగాణ, ఏపీ డీసీసీ అధ్యక్షుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ హాజరయ్యారు. హెలిప్యాడ్ వద్ద రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ తోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన రెండు రాష్ట్రాల ఉమ్మడి పీఏసి సమావేశంలో రాహుల్ గాంధీ పార్టీ బలోపేతం, సంస్థాగత పటిష్ఠత, ప్రజలతో నేరుగా అనుసంధానం వంటి కీలక అంశాలపై నాయకులకు దిశా-నిర్దేశం చేశారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని మరింత బలపరచాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగగా, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొన్నది.

## ఇంటర్నేషనల్ డాక్టరేట్ అవార్డు అందుకున్న సింగం భాస్కర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాకు చెందిన నేతాజీ జూనియర్ కాలేజీ విద్యాసంస్థ అధినేత సింగం భాస్కర్ కు అరుదైన గౌరవం దక్కింది. ఇంటర్నేషనల్ తమిళ్ కల్చరల్ యూనివర్సిటీ వారు రిటైర్డ్ సివిల్ జడ్జి కే వెంకటేశన్, చెన్నై చేతుల మీదుగా యూనివర్సిటీకి చెందిన ప్రముఖులు డాక్టర్ ఆనంద్ రాజ్, డాక్టర్ కోటర్ వాయి నాగార్జున్, డాక్టర్ కే మణిగండ రాజా, ప్రముఖ సినీనటి డాక్టర్ నిరోషా,ల ఆధ్వర్యంలో ప్రధానం చేశారు. డాక్టరేట్ అవార్డుకి ఎంపికయిన సింగం భాస్కర్ గత 38 సంవత్సరాలుగా విద్యారంగంలో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నతాధికారులుగా వివిధ శాఖలలో ఉద్యోగులుగా ఉన్నత స్థాయిలో నిలబెట్టిన నేతాజీ విద్యాసంస్థల అధినేత సింగం భాస్కర్ కు హానర్ ఆఫ్ డాక్టర్ ఎడ్యుకేషన్ పట్టాను ప్రధానం చేశారు. ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డును అందుకోవడం పట్ల జగిత్యాల జిల్లకు చెందిన జగిత్యాల రామాలయం మాజీ అధ్యక్షులు సింగం గంగాధర్ బిసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్, పట్టణ బిజెపి మహిళా అధ్యక్షురాలు సింగం పద్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ లు జి.ఆర్ దేశాయి,అడువాల జ్యోతి లక్ష్మణ్, కె ఎల్ గ్రూప్స్ చైర్మన్ కొండ లక్ష్మణ్, జగిత్యాల పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్ పో.ప జగిత్యాల జిల్లా అధ్యక్షులు కొక్కుల రాజేష్ అలిశెట్టి రాజు వడ్డేపల్లి శ్రీనివాస్ ఆడెపు రాజశేఖర్, డాక్టర్ హేమంత్, డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి, భీమనాతి ఉమాదేవి డాక్టర్ శంకర్, ఒకేషనల్ జూనియర్ కళాశాల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు, సెక్రెటరిహరికృష్ణనేత ,లతోపాటు,సింగం లత ఐశ్వర్య రేవతి డాక్టర్ సతీష్ డాక్టర్ ప్రశాంత్, పులిశెట్టి ప్రభాకర్ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం అవార్డు గ్రహీత సింగం భాస్కర్ ను అభినందించారు.

## పెన్షనర్లకు సత్వర సేవలు అందిస్తాం

**- జిల్లా ట్రెజరీ అధికారి ఎస్. మధు కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పెన్షనర్లకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సత్వర సేవలు అందిస్తామని జగిత్యాల జిల్లా ట్రెజరీ అధికారి ఎస్. మధుకుమార్ అన్నారు. సోమవారం జిల్లా ట్రెజరీ అధికారిగా ఎస్. మధు కుమార్ పూర్తి ఆదనపు పదవీ భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా, డివిజన్, మండలాల పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు పుష్ప గుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్బంగా జిల్లా ట్రెజరీ అధికారి మాట్లాడుతూ గతంలో టీఎన్జీవో, రెవిన్యూ ఉద్యోగుల నేతగా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, ప్రస్తుతం పెన్షన ర్ల జిల్లా అధ్యక్షులుగా పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న హరి అశోక్ కుమార్ ను, వారి సంఘాల ప్రతినిధులను అభినందించారు. అనంతరం పెన్షనర్ల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ గతంలో టీ ఎన్జివో నేతగా పని చేసిన మధు కుమార్ జిల్లా ట్రెజరీ అధికారిగా పదవీ భాధ్యత లు స్వీకరించడం జిల్లా ట్రెజరీ ఉద్యోగులకు గొప్ప అండ అన్నారు.ఏ. టి. వో మయూరి,ఎస్. టి. వో. లు గణేష్, విజయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రవిలు ఉద్యోగులకు, పెన్షనర్ల కు విశిష్ట సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు పూసాల అశోక్ రావు, నాయకులు ఎం. డి. యాకూబ్, ఎం. డి. వజీర్,పబ్బా శివానందం,సయ్యద్ యూసుఫ్, ఎం. డి. ఎక్బల్, రజాక్, గంగాధర్, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో నీటి విడుదలతో పంటల రక్షణ -- రైతుల కృతజ్ఞతలు

**సూర్య కొడిమ్యాల**



మండు వేసవిలో రైతుల అవసరాలను ముందుగానే ఆలోచించి పంటలను కాపాడినందుకు మేడిపల్లి సత్యం కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. పోతారం చెరువు ను నీటితో నింపి, కింద ప్రాంతాల్లోని రైతులకు కూడా మేలు చేకూరేలా కాలువల ద్వారా సకాలంలో నీటిని విడుదల చేయడంతో పంటలకు ప్రాణం పోసినట్టయ్యిందని రైతులు పేర్కొన్నారు.చెరువు నుంచి నిరంతర నీటి సరఫరా అందడంతో పంటలు ఎండల బారిన పడకుండా కాపాడబడినట్లు రైతులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సర్పంచ్ తిరుపతి మాట్లాడుతూ, మండుతున్న వేసవిలోనూ చెరువును నింపించి కాలువల ద్వారా నీటిని అందించేలా చొరవ చూపిన ఎమ్మెల్యే సత్యం చర్యలు రైతులకు ఎంతో ఉపశమనాన్ని ఇచ్చాయని అన్నారు. భవిష్యత్తులోనూ సాగునీటి సమస్యలు రాకుండా అవసరమైన చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏం సి వైస్ చైర్మన్ కొండూరు రాజేష్, పార్టీ మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, నాయకులు , తోకల శ్రావణ్, నర్సయ్య, ఆంజనేయులు ,విజయ్, తిరుపతి,ఆదిరెడ్డి రైతులు లచ్చిరెడ్డి, ఓదేలు, లింగారెడ్డి, రాజయ్య, దుర్గయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ దేశాలలో ఉద్రిక్త పరిస్థితుల లో చిక్కుకున్న వారి సహాయార్థం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**- పోలీస్ కమిషనర్ వెల్లడి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా గల్ఫ్ దేశాలలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో నిజామాబాదులో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం న్యూఢిల్లీలో ఒక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ వారి తో సమన్వయం చేసుకుంటూ నిజామాబాద్ జిల్లాలో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం ఆ ప్రాంతాల్లో నిజామాబాదు పౌరులు ఉన్న వారి కుటుంబ సభ్యుల సమాచారం కోసం నిజామాబాద్ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు. 24/7 కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ నిజామాబాద్ పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712659700 పోలీస్ కంట్రోల్ రూమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ : 8712659821 కు సంప్రదించగలరని నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలియజేయడం జరిగింది.